

# ఇందిరమ్మ గృహాలకు ఇసుక ఉచితం

అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు


కలెక్టర్ తేజస్ నందలాల్

16వ పేజీలో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 17, ఏప్రిల్ 2025 16 పేజీలు





2 లో..

# భూ సమస్యలకు.. రాం..రాం

**సాధాబైనామా రైతుల్లో ఆశలు**

**సమస్యలపై నివృత్తి చేసేందుకు సభలు**

**ప్రభుత్వ నిర్ణయంతో ధరఖాస్తులకు కలగనున్న మోక్షం**

**సమస్యల పరిష్కారం దిశగా అడుగులు**

భూ సమస్యలకు చెక్ పెట్టేందుకు ర్రాష ప్రభుత్వం భూభారతి పేరుతో కొత్త ఆర్వోఆర్ చట్టానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యలను పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు అడుగులు వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల్లో నెలకొన్నా సమస్యలపై నివృత్తి చేసేందుకు నేటి నుంచి క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సును నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. ఎన్నో సమీక్షా సమావేశాల అనంతరం పురుడు పోసుకున్న భూ భారతి చట్టంలో ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టింది. 2014 జూన్ 02 కంటే ముందు గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూమిని సాధాబైనా ద్వారా కొనుగోలు చేసి గత 12 యేండ్లుగా అనుభవంలో ఉంటూ అక్టోబర్ 12,2020 నుంచి నవంబర్ 10, 2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం సన్న,చిన్నకారు రైతులు పెట్టుకున్న ధరఖాస్తులపై ఆర్డీవోలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుంచి ప్రస్తుత రిజ్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికేట్ జారీ చేయనున్నారు. హక్కుల రికార్డుల్లో సదరు భూముల వివరాలను నమోదు చేసి పట్టాదారు పాస్‌పుస్తకాలను జారీ చేయనున్నారు.

భువనగిరి, ప్రభాతవార్త :

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 54,821 ధరఖాస్తులు రాగా ... అందులో సుమారుగా 26,062 ధరఖాస్తులను పరిష్కరించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే నల్గొండ జిల్లాలో 28,314 ధరఖాస్తులు రాగా .. 4,234 ధరఖాస్తులు పరిష్కరించగా .. మరో 13,080 ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. సూర్యాపేట జిల్లాలో 18,545 ధరఖాస్తులు రాగా భువనగిరి జిల్లాలో 9వేల ధరఖాస్తుల సాదాబైనామాల కింద భూములను క్రమబద్ధీకరించాలని గత ప్రభుత్వ హయాంలో మీ సేవా కేంద్రాల ద్వారా ధరఖాస్తులు చేసుకున్నారు. యేండ్లు గడిచిపోతున్నా సాదాబైనామాల సమస్యలకు



6వ పేజీలో..

# మర్రిగూడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వేసవిలో తాగునీటి సమస్యలేకుండా చూడాలి**

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

మర్రిగూడ,16ఏప్రిల్,ప్రభాతవార్త: మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాలు,తండాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మర్రిగూడ కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని,స్థానిక ఎంపిడివో కార్యాలయంను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎంపిడివో , సంబందిత

# అందాల భామలకు ఆతిథ్యం ఇవ్వనున్న.. పోచంపల్లి

**ఏర్పాట్లు పరిశీలిస్తున్న రాష్ట్ర టూరిజం సాంస్కృతిక కార్యదర్శి స్మిత సబర్వాల్ కలెక్టర్ హనుమంతరావు**

**మే నెల 15న ఇక్కత్ వస్త్రాలతో ర్యాంప్ వాక్**

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త చేనేత వస్త్ర ప్రపంచానికి పరిచయం చేసిన భూదాన్ పోచంపల్లికి ప్రపంచ సుందరీమణులు మే నెల 15న పర్యటించనున్నారు, ఈ యొక్క పర్యటన భాగంగా బుధవారం మున్సిపల్ కేంద్రంలోని టూరిజం పార్కులో రాష్ట్ర టూరిజం సాంస్కృతిక కార్యదర్శి



2వ పేజీలో..




**అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు**

# సమన్వయంతో ముందుకెళ్లాలి

**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి**

భువనగిరి ,ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సంక్షేమ అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశం కొనసాగింది 16లో..

## భూ సమస్యలకు ఇక రాం రాం ..

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారానికి నోచుకోకుండా పోవడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో భూ సమస్యలకు శాశ్వతంగా చెక్ పెట్టాలనే లక్ష్యంతో నవంబర్ 02, 2020న ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. గతంలో ధరణి పాస్‌పుస్తకాల ముందు ఉన్న పట్టాదారు పాస్‌పుస్తకాల్లో ఒకరికి అమ్మిన భూములను మరొకరికి దర్జాగా పట్టాల మార్పిడి చేయడంతో భూ సమస్యలకు వివాదాలు నెలకొన్నాయి. వీటిని పరిష్కరించడానికి భూమి అమ్మిన వ్యక్తి నుంచి రిజిస్ట్రేషన్ చేసే రోజు సదరు భూమి తొలగింపుకు గురై కొనుగోలు చేసే వ్యక్తి పేరిట సదరు భూములు నమోదు అవుతూ పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ అయ్యేది. క్షేత్రస్థాయిలో ధరణి పోర్టల్‌లో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతుండడంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి చట్టానికి శ్రీకారం చుట్టింది. కనీసం ఈ చట్టంతో అయిన సర్వే నెంబర్‌లకు సంబంధం లేని రైతుల వివరాలను తొలగించి వాస్తవంగా ధరణి నెంబర్‌లో ఉండాల్సిన భూములను ఏ మేరకు అధికారులు సవరణలు చేస్తారో వేచి చూడాల్సిందే.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో రైతులకు భూభారతి చట్టంతో కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్యతో పాటు జిల్లా స్థాయి అధికారులంతా సమావేశాల్లో పాల్గొని రైతులు అడిగే సమస్యలను నివృత్తి చేయడానికి కసరత్తు పూర్తి చేశారు.



## 49 డివిజన్‌లో పర్యటించిన కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 16 ప్రభాత వార్త

శానిటేషన్, ఇంజనీరింగ్ విజిట్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య 49 వ డివిజన్ లో పర్యటించి అక్కడ ఇంజనీరింగ్ అధికారులు, సానిటరీ సూపర్వైజర్ తో కలిసి డివిజన్లో ఎక్కడెక్కడ నీరు ఆగుతుంది అనేది పరిశీలించారు రామాలయం కి వెళ్లే దారిలో కలవట్ చిన్నగా ఉండి మీరు స్ట్రక్ అయి వర్షం వచ్చినప్పుడు నీళ్లు రోడ్డు మీదకి వస్తున్నాయని దృష్టికి తీసుకురాగా ఆ రోడ్డు హైట్ పెంచేలా మరియు అక్కడ కలవర్ట్ నిర్మాణం చేపట్టేలా ఎస్టిమేషన్ ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది అంతే ఆ డివిజన్లో శానిటేషన్ ఎలా చేస్తున్నారు కాలువలు తీస్తున్నారా లేదా అనేది పరిశీలించి ట్రాక్టర్లు మరియు ఆటో ప్రతిరోజు వస్తున్నాయా లేదా అనేది అక్కడ వారిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్ఓబి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో జిమ్ తోపాటు పార్కు ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ దుద్దుకూరు వెంకటేశ్వర్లు కమిషనర్ కు దృష్టికి తీసారాగా ఎస్టిమేషన్ వేసి పంపించాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఏపీజీబీ బ్యాంకు పక్కన కల్వర్టు వర్షం వచ్చినప్పుడు నీళ్లు వెళ్లడం లేదని కార్పొరేటర్ కమిషనర్ కు చెప్పగా ఎస్టిమేషన్ వేసి కల్వర్టు పెంచాలని అధికారులను కోరారు.19వ డివిజన్లో పర్యటించి అక్కడ రోడ్డు మీదికి నీళ్లు వస్తున్న ప్రదేశాన్ని పరిశీలించి ఆ ప్రదేశం కి ఎక్కడెక్కడ నుంచి నీరు వస్తుంది అనేది చూసి కాలువ నిర్మాణం లేదా కల్వర్టు నిర్మాణం చేపట్టాలా అనేది ప్లాను సిద్ధం చేసి చూపించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు

## అందాల భామలకు ఆతిథ్యం ఇవ్వనున్న పోచంపల్లి

(మొదటి పేజీ తరువాయి..)

స్మిత సబర్వాల్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అకస్మితంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది, అనంతరం స్మిత సబర్వాల్ మాట్లాడుతూ.... వచ్చే నెల 15 తేదీన దాదాపు 140 దేశాల నుండి మూడు వేల మంది అందాల భామలు, మరియు విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని పోచంపల్లి చేనేత వస్త్రాలు అంతర్జాతీయంగా పేరుగాంచిన భూదాన్ పోచంపల్లికి మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనే అందాల భామలు ఇక్కడి చేనేత కార్మికులతో ముఖాముఖి మాట్లాడటం అనంతరం మొగ్గాలపై చేనేత వస్త్రాల తయారీ



ప్రక్రియ పరిశీలిస్తారు, మరియు చేనేత చీరలు ధరించి ర్యాంప్ వాక్ చేసేలా కార్యక్రమాన్ని రూపొందిస్తామని మిస్ వరల్డ్ పోటీల్లో ఈవెంట్లను నిర్వహించి పోచంపల్లి చేనేత వస్త్రాల విశిష్టతను వీడియో గ్రాఫి చేసి దాని ఫలితంగా చేనేత వస్త్రాలను అంతర్జాతీయంగా మరింత పేరును తీసుకుపోవడమే ముఖ్య ఉద్దేశమని తెలంగాణ పర్యటక సాంస్కృతిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా పేరు గావించాలని వారు తెలియజేయడం జరిగింది.

# మార్కెట్ వర్గాలను కలవర పెట్టిన అకాల వర్షం

**జాగ్రత్తతో తప్పిన భారీ నష్టం**

**తెల్లవారుజామున మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు**

**కొన్ని తడిసాయి**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కురిసిన అకాల వర్షం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వర్గాలను కలవర పెట్టింది. మిర్చి బస్తాలన్నీ 90 శాతం షెడ్లు కిందనే ఉండడంతో భారీ నష్టం తప్పింది. ఇదిలా ఉంటే తెల్లవారుజామున మార్కెట్కు వచ్చిన మిర్చి బస్తాలు దాదాపు రెండు మూడు వందల బస్తాలు పాక్షి కంగా వర్షానికి తడిసినట్లు రైతులు తెలిపారు. ఆ రైతులకు సైతం మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్లగర్ల హనుమంతరావు ఆదేశాల మేరకు మార్కెట్ కార్యదర్శి సూచనలతో కార్బన్ పట్టాలను అందజేశారు. అయినప్పటికీ కొన్ని మిర్చి బస్తాలు వర్షానికి తడిచాయి. వర్షం ప్రారంభం కాగానే మార్కెట్ కమిటీ చైర్మన్



మార్కెట్ అధికారులకు ఫోన్ చేసి మిర్చి బస్తాలు ఎక్కడైనా తడుస్తు న్నాయా ,అనే విషయంపై పరిశీలన చేయాలని సూచించడంతో మార్కెట్ మూడవ గ్రేడ్ కార్య దర్శి రామాంజనేయులు ఆ సమయంలో మార్కె ట్లో తిరుగుతూ మిర్చి లాట్లను పరిశీలించినట్లు హనుమంతరావు తెలిపారు. కాగా కామేపల్లి మండలం గోవిందరాల, తిరుమలాయపాలెం మండలం నుంచి మిర్చి తీసుకుని మార్కెట్కు వచ్చిన కొంత మంది రైతులు తమ మిర్చి బస్తాలు వర్షానికి తడిచాయని, మార్కెట్ అధికా రులు టార్ బాల్ ఇన్ పట్టాలు ఇచ్చినప్పటికీ అకస్మాత్తుగా వర్షం రావడంతో బస్తాలను పూర్తిగా తడిసిపోకుండా చూడలేకపోయామని పేర్కొన్నారు..... తడిసిన మిర్చి కొనే నాథుడు లేడు.... ఇదిలా ఉంటే తడిసిన కొద్దిపాటి మిర్చి బస్తాలను కొనేందుకు కొనుగోలుదారులు ముందుకు రావడం లేదని రైతులు తెలిపారు. కొనుగోలు చేయకముందే తమ మిర్చి బస్తాలు కొనుగోలు చేయాలని రైతులు కోరగా ఒక్కో బస్తాకు ఐదు కిలోలు తారం కింద తీసేస్తామని కొనుగోలుదారులు చెప్పినట్లు రైతులు పేర్కొంటున్నారు. జెండా పాట 13500 మిర్చి పలకగా సాధారణ కొనుగోళ్లు 10000 ,,8000 లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని వారు తెలిపారు. ఇక తడిసిన మిర్చి నీ మళ్లీ ఆరబోసి ఎండిన తర్వాత వాటిని కొనుగోలు చేస్తామంటున్నారని, అలా చేస్తే తమకు తీవ్రస్థాయిలో నష్టం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. తడిసిన మిర్చిని కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మొత్తం మీద మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తల్లాడ రమేష్ అప్రమత్తంగా ఉండి అధికారులను అప్రమత్తం చేయడంతో అకాల వర్షానికి భారీ నష్టం జరగకుండా తప్పిందని చెప్పవచ్చు.

## ప్రియదర్శినిలో ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ పై వర్క్ షాప్

ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 16, ప్రభాత వార్త:

ప్రియదర్శిని మహిళల కళాశాల లో కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఇంటలిజెన్స్ ఆటోమేషన్ పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నవీన్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులను ఇంటెలిజెన్స్ ఆటోమేషన్ పై అవగాహన ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. సంస్థ ప్రతినిధి సతీష్ మాట్లాడుతూ ఇంటెలిజెంట్ ఆటోమేషన్ అనేది కృత్రిమ మేధస్సు ఇతర అభిజ్ఞా సాంకేతికతలను కలిపి పనులు ప్రక్రియలను ఆటోమేట్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాహుల్ , సోనియాలపై కేసులతో బ్లాక్ మెయిల్..!

**నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, సోనియాగాంధీల పేర్లు ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన కేసులో ఇరికించి బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ నీరజ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లగర్ల హనుమంతరావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలోని కేంద్ర ఆదాయపన్ను శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు , మాట్లాడుతూగతంలోనే ఈ కేసులో సుబ్రహ్మణ్యస్వామి అనే అతను ఆరోపణలు చేసి కేసు వేయడం జరిగింది అన్నారు . అన్ని విచారణలు జరిపి ఈ కేసులో ఎటువంటి , తప్పు జరగలేదని ఆనాడు కోర్టు , తీర్పు చెప్పింది అన్నారు . త్వరలో బీహార్ లో ఎన్నికలు జరగనుండడంతో ఆ ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి రాహుల్ గాంధీ కుటుంబాన్ని బదనాం చేయడం ద్వారా లబ్ధి పొందాలని కుట్ర పండుతోందని ఆరోపించారు. ఒకసారి ఇదే కేసులో కోర్టులో విచారణ జరిగి తప్పులేవి జరగలేదని చెప్పిన తరువాత మళ్లీ రాహుల్ సోనియా పేర్లను ఆ కేసులో చేర్చి విచారించే ప్రయత్నం అత్యంత కుట్రపూరితమని నాయకులు ఆరోపించారు.

# గంజాయి రవాణా, వినియోగం కేసులో నిందితుడి అరెస్ట్

*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:* గంజాయి అక్రమ రవాణా, వినియోగం కేసులో నిందితుడిని అరెస్టు చేసి అతని నుండి 900 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని జమీలాపేట గ్రామంలో నివాసముంటున్న రాజస్థాన్ రాష్ట్రం కు చెందిన మొయినుద్దీన్ ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో, రాజస్థాన్ లోని అనిల్ నుండి తక్కువ రేటుకు తీసుకువచ్చి చిన్న చిన్న ప్యాకెట్లు చేసి చుట్టుపక్కల ప్రాంతాల్లో పనిచేసే గంజాయి అలవాటు ఉన్న వారికి అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈనెల 13న రాజస్థాన్ వెళ్లి అనిల్ నుండి 900 గ్రాముల గంజాయి కొనుగోలు చేసి మంగళవారం రాత్రి 8 గంటల 30 నిమిషాల ప్రాంతంలో నెమరగొముల నుండి జమీలాపేట గ్రామానికి వస్తుండగా వాహనాలను తనిఖీలు చేస్తున్న పోలీసులకు భయపడి పారిపోవాలని చూస్తుండగా పట్టుకొని 900 గ్రాముల గంజాయితోపాటు, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ



గంజాయి సరఫరా చేసిన, వినియోగించిన చట్టపరమైన నేరమని అన్నారు. గంజాయి కేసులో అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే సామాజిక రక్షణలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేసి జైలు లో ఎక్కువ రోజులు గడిపే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. గంజాయి వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రమేష్, టి. అమర్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి, పోలీసులు జి. రమేష్ ఎం. నరేష్, ఎస్ పి ఓ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం



*గట్టుప్పల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:* గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఐరన్, విటమిన్స్ కలిగి ఉన్న ఆహారం తీసుకోవాలని సిడిపివో లావణ్య అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గట్టుప్పల్ మండల కేంద్రంలోని వెల్మకన్నె గ్రామంలో 1,2 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహారంపై అవగాన కల్పించారు. కార్యక్రమంలో సిడిపివో లావణ్య, ఏసిడిపివో వెంకటమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనతను అధిగమిండానికి మిల్లేట్స్, ఆకు కూరలు, పండ్లు, గుడ్లు వంటి ఆహారాన్ని ప్రతిరోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. గర్భిణీలు పోషకారహారం తీసుకోవడంవల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ మహేష్, ఏఎన్ఎం అరుణ, విబికెలు రిజ్వాన, స్వరాజ్యం, ఆశవర్కర్లు సునీత, సరస్వతి, అంగన్వాడీ టీచర్లు వనజ, సంతోష, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నాంపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో పెద్దాపురం గ్రామ శివారులో బుధవాంర ఐకెపి సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో దేవ్ సింగ్, ఎంపిడివో శర్మ, మండల సమైక్య అధ్యక్షురాలు, కమిటీ మెంబర్ ఇందిర మాట్లాడుతూ రైతులు కల్లాలవద్దనే వరి ధాన్యం ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారుతాలు, మట్టిపెల్లలు లేకుండా శుభ్రపరిచి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, భవాని, ఏపిఎం వినోద్‌కుమార్, ఏవో శివ, ఎఈవో జగన్, సిసిలు మసన సత్యనారాయణ, శ్రీశైలం, నాగమ్మ, రైతులు దశరథ, వెంకటయ్య, సైదయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని బలోపేతం చేయాలి: బడుగు లక్ష్మయ్య

*చండూరు,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేసేవిదంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ నూతన సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి, ప్రతీ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ హడ్‌హక్ కమిటీ సభ్యులు మహ్మద్ షరీఫ్, నియోజకవర్గ నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గంట అంజయ్య, పాపిడి నరసింహ, బొమ్మగాని కృష్ణయ్య, సీనియర్ నాయకులు బోడ భిక్షమయ్య, సాయం రాములు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ నిర్వాహకులతో సమావేశం



*చండూరు రూరల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:* ఎరువులు విత్తనాలను డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారి వి.చంద్రిక అన్నారు. బుధవారం చండూరు మండలంలోని బంగారుగడ్డ రైతు వేదికలో ఆమె ఆధ్వర్యంలో మండలంలోని ఎరువులు, పురుగులమందుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. వచ్చే వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను సకాలంలో అందించాలని అన్నారు. డీలర్లు చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని ,కల్తీ ఎరువులు, విత్తనాలు విక్రయించవద్దని సూచించారు. ముఖ్యంగా డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, అన్ని వివరాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు. రిజిస్టర్‌లు, బిల్ బుక్స్, తదితర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అన్నిరకాల విత్తనాలుప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పిధరలకే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని, లేనిచో చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతు సోదరులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, పంట కాలం అయిపోయేవరకు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగోడు ఓవో టెక్నికల్, పి.మల్లేష్, ఏఈవో బాలరాజు, నాగార్జున, డీలర్లు పాల్గొన్నారు.

## చామలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో గ్రిల్స్ ఏర్పాటు



*చండూరు రూరల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:* చండూరు మండలంలోగల చామలపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సీనియర్ పాత్రికేయులు వనమాల ప్రభాకర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు డా.వనమాల నాగేంద్రబాబు గ్రిల్స్ ఏర్పాటు చేయించారు. స్కూల్ సెలవుదినం రోజుల్లో పాఠశాలలోకి కుక్కలు, మేకలు, ఇతర జంతువులు ప్రవేశించి అపరిశుభ్రం చేస్తున్నాయని జిహెచ్ఎం ఎన్.పద్మావతి తెలియజేడంతో ఆయన వెంటనే గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. గ్రిల్స్ ఏర్పాటు చేసిన ప్రభాకర్ సతీమణి వనమాల నిర్మల, వారి కుమారుడు నాగేంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చామలపల్లి మాజీ ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.ఆంజనేయులు, కారింగు ఆంజనేయులు, సురేష్; రాములు, సౌజాత, స్వర్ణలత, శ్రవణ్‌కుమార్, గ్రామస్తులు కాటం సాయిలు, రాసాల ఆంజనేయులు, రాసాల మోహన్, నేర్లకంటి వెంకన్న, భిక్షమయ్య, నేర్లకంటి ముత్తయ్య, రవి, కాటం సైదులు, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆటో బోల్తా మహిళ మృతి పలువురికి గాయాలు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)* మిరపకాయలు ఏరేందుకు ఆటోలో వెళుతుండగా ఆటో బోల్తా పడి మహిళ మృతి చెందగా పలువురు కూలీలు గాయపడ్డ సంఘటన ఆత్మకూరు ఎస్ మండలం కోటపహాడు వద్ద బుధవారం జరిగింది. ఎస్సై శ్రీకాంత్ కథనం ప్రకారం సంఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. టేకుమట్ల గ్రామానికి చెందిన మహిళలు ఆత్మకూర్ ఎస్ మండలం శెట్టి గూడెం గ్రామంలో మిరపకాయలు ఏరెందుకు ఆటోలో వెళ్తున్నారు. మార్గమధ్యంలో కోట పహాడ్ గ్రామం శివారు చెరువు కట్ట వద్ద అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో డ్రైవర్ కుక్కను తప్పించబోయే ప్రయత్నంలో అదుపు తప్పడంతో ఆటో బోల్తా పడింది. అందులో కూర్చున్న మహిళ యాదమ్మ (50) ఆటోలో నుండి రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు కూలీలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలు యాదమ్మ కుమారుడు లింగరాజు ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ కేశరాజు పల్లి శంకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

## పల్లెలు ప్రశాంతంగా ఉండేలా చూడాలి

### అదనపు ఎస్పి నాగేశ్వరరావు



*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:* ప్రతి పౌరునికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూర్యాపేట అదనపు ఎస్పి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి మండలం లోని లింగగిరి గ్రామములో పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలీసు ప్రజాభరోసా కార్యక్రమానికి అదనపు ఎస్పి ఎం నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని శాంతియుతంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు. అందరూ కలిసిమెలిసి ఉండి ఒకరికొకరు గౌరవించుకోవాలని అన్నారు. పౌరులు చట్టాల పై అవగాహన కలిగి చట్టానికి లోబడి నడుచుకోవాలని వివరించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. నేరాలకు పాల్పడితే జైలుశిక్షలు తప్పవు అన్నారు. చట్టాన్ని ప్రతిఒక్కరూ వినయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో సిఐ చరమందరాజు, ఎస్ఐ లు ముత్తయ్య, బాబు, పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరి ఆత్మహత్యకు కారమైన వ్యక్తికి ఉరి శిక్ష విధించాలి

*చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి లోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు మల్లేశ్వరికి నివాళులర్పించారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమాదిగ హాజరై మాట్లాడుతూ నిడమనూరు మండలం బొక్కముంతలపహాడ్ గ్రామానికి చెందిన ధళిత బిడ్డ మల్లేశ్వరి అదే గ్రామానికి చెందిన జానారెడ్డి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని, జనారెడ్డి మల్లేశ్వరిని పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసి, మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని, విషయం తెలిసిన మల్లేశ్వరి మనస్థాపంతో ఈ నెల 13న హైద్రాబాద్‌లోనే హాస్టల్‌లో అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు. తన చావుకు కారణమైన 9మంది పేర్లు మెసేజ్‌లో పెట్టినట్లు తెలిసిందన్నారు. మల్లీశ్వరి మృతి కారకులైనవారికి ఉరి శిక్ష విధించాలని, కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, రూ.50లక్షలు కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల శ్రీకాంతన ు నల్ల కాశయ్య, నల్ల ప్రసాద్, వింజమూరు సూర్య, రమేష్, రాజు, వింజమూరు కళ్యాణ్, శివ, రాజేష్, లు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమం లో అన్న ప్రసాదం



*మునగాల ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

మ్తండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేమూరి. సత్యనారాయణ మాట్లాడుతూ చిలుకూరు మండల పరిధిలోని రామాపురం( కట్టకొమ్ముగూడెం ) గ్రామానికి చెందిన వేమూరి. శ్రీనివాసరావు రాణి దంపతుల కుమారుడు. వేమూరి యశ్వంత్ చౌదరి. ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. వృద్ధులకు మానసిక వికలాంగులకు ఇలా ఒకరోజు వారికి కడుపునిండా పట్టెడు అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడం సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్16,ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాల యంలో తిరుకళ్యాణ బ్రహ్మోత్స వాలు ముగిశాయి. కార్యక్రమాలలో భాగంగా బుధవారం ప్రభాతవేళ స్వయంభు వులను సుప్రభాతంతో మేల్కొలిపిన అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చన లు, మూలవిరాట్టులకు నిత్య కైంకర్యాలు జరిపారు. శ్రీరుక్మిణి, సత్యభామ, గోదాదేవి స మేత వరాహ శ్రీ వేణుగోపాలస్వామి వారికి శ్రీ రాజ్యలక్ష్మినృసింహస్వామి వారికి ఆళ్వారాదుల కు స్నపనము, అష్టోత్తరశతఘటాభిషేకం చేశారు. సాయంత్రం పవళింపుసేవ ఘనంగా జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వేదపండితులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఈవోఎంపీ లక్ష్మణరావు, ముడుంబై పవన్ కుమారాచార్యులు, ముడుంబై వెంకటరామానుజాచార్యులు, సప్తగిరి ఆచార్యులు, ముడుంబై శ్రీనివాసచార్యులు, ముడుంబై అనంతచార్యులు, ముడుంబై మోహనాచా ర్యులు, ముడుంబై లక్ష్మినాధాచార్యులు, ఆలయఅర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై రంగాచార్యులు, పరావస్తు శ్రీనివాస చార్యులు, భక్తులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశ్వీరదించిన బాలునాయక్

*కొండమల్లేపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



చింతకుంట్ల దేశ్‌ముఖ్ వారికుంట గ్రామానికి చెందిన యువ జన కాంగ్రెస్ దేవకొండ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్ సోద రుడు యేకుల ఆనంద్ ,వెంకమ్మ కుమారుడు ,గౌతమ్, నవ్య దంపతులకు జన్మించిన పుత్రిక విదిష జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్స్ లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ హాజరై చిన్నారి విదిషను, కుటుంబ భ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, కొండమల్లేపల్లి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు, బహుజన మేధావి డా. యేకుల రాజారావు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్, యేకుల అనిత సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, కొర్ర నాగరాజు, మొయిన్, రిటైర్డ్ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ యేకుల రఘుపతి, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి, అడ్వకేట్ నూనె సురేష్, బత్తుల దినకర్, నారిమల్ల మల్లేష్, రెడ్డిమల్ల రవి, పంబలి పర్వతాలు, నాగటి హరీష్, బెజవాడ శంకర్‌గౌడ్, గోరటి అంజి, బయ్యా శీనయ్య, పాతుకుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి కోట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



*కోదాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*

పట్టణంలోని బొడ్రాయి బజారులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ లక్షి ్మ కోట మైసమ్మ తల్లి ఆలయం ఆరవ వార్షికోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు. పట్టణ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని, నైవేద్యాలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున: ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు ఆవుల రామారావు, సట్టు నాగేశ్వరరావు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, వి రవీందర్ రెడ్డి, పైడిమర్రి వెంకటనారాయణ, పైడిమర్రి నారాయణరావు, తోట శ్రీను, గంధం రంగయ్య, పందిరి సత్యనారాయణ, అబ్బాయి రాముడు, కోట వెంకటేశ్వరరావు, గంధం పాండు, ఆలేటి సత్యనారాయణ పాల్గొన్నారు.



## నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణ

*నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నడిగూడెం నాణ్యత ప్రమాణాల పై జాతీయ క్వాలిటీ అసెస్మెంట్ వారు ఆన్లైన్ ద్వారా సమీక్షి ంచి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోట చలం పర్యవేక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం అధికారిని ఉమ, మెడికల్ ఆఫీసర్ రాజేష్, ఎన్ క్యూ యు ఏ ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్స్ డాక్టర్ మణిరత్నం డాక్టర్ వీరేంద్రనాథ్, డాక్టర్ అఖిల్ మరియు వైద్యులు వైష్ణవి పూజ మాధురి గౌతమి విక్రం మహేశ్వరి, పీహెచ్ఎన్ కేజియా, నడిగూడెం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం లు ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, శైలజ ఆశాలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి

*మునగాల ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త గంధం. సైదులు తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గతంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆరబోసిన పోసుకున్న ధాన్యాన్ని పరిశీలించారు. కొన్ని రోజులుగా వరి పంట నూర్పిడి చేసిన రైతులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే మద్దతు లభిస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు అన్నారు. మునగాల నారాయణ గూడెం కృష్ణానగర్, గణపవరం, తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి గ్రామాలకు కొంతమంది రైతులు 10, 15 రోజుల నుంచి నూర్పిడి చేసిన ధాన్యాన్ని మండల కేంద్రంలో తీసుకువచ్చి ఆరబెట్టుకున్నారన్నారు ఇప్పటికే 60, 70!! రైతులు వరి నువ్వు ఇప్పుడు చేయించి ధాన్యం అమ్ముకోనందుకు సిద్ధం చేసుకున్నారన్నారు. అయినప్పటికీ ఆఫీసర్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రోజు వస్తున్న మబ్బులు వర్షాలతో దిక్కు తోచని స్థితిలో పడిపోయారన్నారు.

# కోదాడ వార్త



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*

మండలంలో సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 17 నుంచి మే 14 వరకు నిర్వహిస్తున్నట్లు నడిగూడెం పశువైద్యాధికారి అఖిల ఈనెల 17న బృందావనపురం, 22న వేణుగోపాలపురం, 23న నడిగూడెం, మే 1న రామాపురం ఏడవ తేదీన చాకిరాల మే 11న శ్రీరంగాపురం 17న తెల్లబెల్లి ఏప్రిల్ 25న రత్నవరం మే 5న ఎక్లాస్కాన్ పేట ఏప్రిల్ 17న సిరిపురం ఏప్రిల్ 22న నారాయణపురం 25న వల్లపురం 30న కార్యక్రమం మే 6న కరివిరాల మే 11న చెన్నకేశవపురం గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు టీములను ఏర్పాటు చేసి శిబిరాలను నిర్వహించి పశువులకు గా లికుంటూ వ్యాధి నివారణ టీకాలు గృహాలకు వచ్చి వేయనున్నట్లు తెలిపారు.

## ముగిసిన బిల్డింగ్ ప్లానింగ్ సాఫ్ట్వేర్ పై శిక్షణ తరగతులు



*కోదాడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థినులకు బిల్డింగ్ ప్లాన్ సాఫ్ట్వేర్ పై రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ బుధవారం తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్ హేమంత్ కృష్ణ ప్రోగ్రామింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. ఈ ప్రోగ్రాం వలన విద్యార్థులకు బిల్డింగ్ ప్లానర్ గా ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు , విభాగాధిపతి డాక్టర్ జనార్ధన్ , అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.



*నడిగూడెం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:*

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రిటైర్ ఉద్యోగి భూ సరాజు రామయ్య గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై బుధవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల , రామాపురం గ్రామస్తులు, , రిటైర్డ్ ఉపాధ్యాయులు, అట్లూరి సత్యనారాయణ, వాణి కుటుంబ సభ్యులు, మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి, మాజీ సీఈవో పొన్నం యేసయ్య , కాంగ్రెస్ పార్టీ. మండల ఉపాధ్యక్షులు అలవాల రామారావు, కాంగ్రెస్ నాయకులు తిప్పిరెడ్డి హనుమారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తిప్పిరెడ్డి చిన్న కోటిరెడ్డి, మాజీ డైరెక్టర్ మారిశెట్టి నరసింహారావు, మాజీ డైరెక్టర్ ఈదా శ్రీనివాసరెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ తోడేటి వెంకటేశ్వర్లు , గ్రామ శాఖ అధ్యక్షులు రణబోతు రాంరెడ్డి, మాల మహానాడు నాయకులు కామల్ల ప్రభాకర్, ఏనుగుల రామారావు, విప్పల నాగిరెడ్డి, మునగా గోవిందు, తదితరులు రాములు పార్థివః దేహం పై పుష్ప గుచ్చాలు, ఉంచి నివాళులర్పించి, సంతాపం తెలిపారు.

# పాలక ప్రభుత్వాలు ఉపాధి కల్పనలో విఫలమయ్యాయి

### ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారు

### గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

*రామన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా టాక్స్ గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ పై అదేవిధంగా ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగాన్ని రూపుమాపాలని డిమాండ్ చేస్తూ ఏడు రోజులపాటు సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర రెండవ రోజు మంగళవారం రామన్నపేట మండలం యెల్లంకి గ్రామంలో కొనసాగింది . ఈ క్రమంలో బుధవారం మండల కేంద్రానికి యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయిని నివారించడంలో, ఆన్లైన్ బెట్టింగులను రద్దు చేయడంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో చిన్న చూపు చూస్తున్నారు అని ఆరోపించారు. అప్పుడప్పుడు నివారణ చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని ,అనేక మంది యువత ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు లేక గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగులకు డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని కుటుంబాలకు భారంగా మారుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు చేయవలసిన పనిని డివైఎఫ్ఐ చేస్తుందని , అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలకు కూడా గంజాయి డ్రగ్స్ పాకిందని దీనిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టి డ్రగ్స్ గంజాయిని నిర్మూలన కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. డ్రగ్స్



,గంజాయి నిర్మూలనకు ప్రభుత్వాలు నిరంతర అవగాహన సదస్సులు దీర్ఘకాలిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనేక మంది నిరుద్యోగులు గ్రామాలలో ఉపాధి అవకాశాలు లేక ఉంటున్నారని వారికి ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఏడు రోజుల పాటు సాగుతున్న యువ చైతన్య సైకిల్ యాత్రకు మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, , జిల్లా కమిటీ సభ్యులు, దుబ్బాక జగన్, శానగొండ రాము,ఎండి సోహెల్ , బండారు శ్రవణ్, జోకు మహేష్, రామన్నపేట మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కర్రె సంతోష్ కన్నబోయిన రాజలింగం , తాటిపాముల మహేష్ తాటిపాములగిరి బండ్ల పవన్ కళ్యాణ్ తాటిపాముల ఉదయ్ తాటిపాముల నవీన్ తాటిపాముల చిన్న నవీన్ కన్నబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ పరీక్షలను బహిష్కరించిన కళాశాల యాజమాన్యాలు

### తెలంగాణ విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి వినతి

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

:ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసే వరకు డిగ్రీ పరీక్షలు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ డిగ్రీ, పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం జరగవలసిన డిగ్రీ పరీక్షలను బహిష్కరించారు. అనంతరంతెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి బహిష్కరణ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పిజీ కళాశాలలకు గత మూడు సంవత్సరముల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కళాశాలలు కేవలం ప్రభుత్వం చెల్లించే రియంబర్స్మెంట్ మీదనే ఆధారపడి ఉన్నందున, వేరే ఇతర ఫీజులు లేని కారణంగా, గవర్నమెంట్ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వలన యాజమాన్యాలు ఈ మూడు సంవత్సరాల నుండి వివిధ మార్గాల ద్వారా అప్పులు చేసి కళాశాలలు నిర్వహించడం, చేసిన అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి అనేకమార్లు ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ఉపముఖ్యమంత్రికి, ముఖ్య మంత్రికి మా పరిస్థితి విన్నవించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోవడంతో, బహిష్కరణ నిర్ణయం తీసుకున్నమని తెలిపారు. స్వయంగాప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డికి విన్నవించినప్పటికీ మా పరిస్థితిని గమనించి సమస్యను పరిష్కరించే దిశగా వారు చేసిన ప్రయత్నాలు విఫలం అవడం జరిగిందని అన్నారు.ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల




యాజమాన్యాలందరూ ఆర్థికపరమైన ఇబ్బందులతో వ్యవస్థలను నడపలేని స్థితిలో భవన యజమానులు సహకరించకతప్పని పరిస్థితిలో రెండు మూడు,ఆరవ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించలేమని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిర్వహించలేమని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీ వారు యాజమాన్యాలపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకుని ప్రభుత్వం వారికి మా పరిస్థితి వివరించి వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు చొరవ తీసుకొని బకాయిలు విడుదల అయిన అనంతరమే పరీక్ష నిర్వహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి విన్నవించినారు. ఈ సమావేశమునకు హాజరైన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యం సభ్యులు, రాష్ట్ర ప్రైవేట్ అఫిలియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల స్టేట్ జనరల్ సెక్రటరీ యాద రామకృష్ణ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మారం నాగేందర్ రెడ్డి, సెక్రటరీ మైలారిశెట్టి సైదారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ హనుమంతు యాదవ్, స్టేట్ ఈసీ మెంబర్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఆర్వో ఆర్ చట్టంపై ప్రతి రెవెన్యూ ఉద్యోగి అవగాహన కలిగి ఉండాలి


### రెవిన్యూ ఆదరణ పథకం కలెక్టర్ జి .వీరారెడి

*భువనగిరి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై ప్రతి రెవెన్యూ అధికారి, సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జిల్లాలోని తాసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బందికి భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం గురించి అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి అనేది ఏమైనా భూ సమస్యలు ఉంటే సులభతరంగా భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించవచ్చని అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారంకు భూమి ఉన్న ప్రతి మనిషికి ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డుల ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలో రేపటి నుండి జరగబోయే అవగాహన సదస్సులు, క్యాంపులు ద్వారా ప్రజలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పించి వారి యొక్క భూ సమస్యలకు ఈ చట్టం సత్వర పరిష్కారం అవుతుందని తెలియజేయాలన్నారు. ప్రజలకు అర్థం అయ్యేలా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, కర పత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్క గ్రామ సమావేశంలో రైతులు, ప్రజల సమస్యలు తెలుసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారత్ ను ప్రజలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లాలోని రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త



### పౌష్టిక ఆహారం బిడ్డ భవిష్యత్తుకు పునాది


*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



:పౌష్టికాహారం అందించడం వల్ల పుట్టిన బిడ్డ భవిష్యత్తుకు పునాది అవుతుందని జమీలాపేట సబ్ సెంటర్ వైద్యాధికారి రమాదేవి పేర్కొన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. గర్భిణీగా నమోదైనప్పటి నుంచి, తల్లి ప్రసవించిన తర్వాత బిడ్డ రెండు సంవత్సరాల వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే వంటకాలు తయారుచేసి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత ఆ శాఖ ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు ఎ.లావణ్య, కె. లక్షి ్మ, వి. బాల సరస్వతి, ఏం. సుజాత, జి. శారద, జి. శివ లీల తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొండమడుగులోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డి విజయశ్రీ ఆశా కార్యకర్తలు పి. సరిత, బాలమణి, సునీత అంగన్వాడి టీచర్లు శోభారాణి, రహీమున్నీసా బేగం, ఉప్పల అమల, ఎం. అనూష, ఆయాలు పద్మ, గోపమ్మ, విద్య తదితరులు పాల్గొన్నారు.

### పోచమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం

*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ లు కోరిన వెంటనే స్పందించిన సికింద్రాబాద్ పద్మారావు నగర్ కు చెందిన కడారి రాజేష్, గాజుల రాధిక ఆలయంలో గ్రానైట్ వేయడం కోసం బుధవారం తమ సొంత నిధులతో గ్రానైట్ ని ఇప్పించారు. వాటిని వేయడానికి రాయరావు పేట గ్రామానికి చెందిన కూకుంట్ల రాజ్యలక్షి ్మ రమేష్ లు ముందుకు రావడం పట్ల గ్రామస్తుల కృతజ్ఞతలు తెలిపారు.

### పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మోత్కూర్ బి ఆర్ ఎస్ నాయకులు

*మోత్కూర్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి మరియు యువజన విభాగం నాయకులు చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్వి, టిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు నల్లమల కృష్ణ బూర్గుల నవీన్ గౌడ్ నాగారం ప్రశాంత్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో మందుల కిరణ్, జిట్ట సాయికుమార్, దాసరి నవీను, దాసరి నరేష్,అన్నదాసు విద్యాసాగర్, బూడిద ప్రవీణ్, కురిమేటి గోవర్ధన్, కొంపెల్లి మల్లేషు కురిమేటి సుమన్, ఎడ్ల సురేషు, దాసరి ఎలేందర్ గజ్జలి మల్లికార్జున్, కొంపెల్లి మస్తాన్ తదితరులు ఉన్నారు



# రైతన్నలకోసం చలివేంద్రాల ఏర్పాటు

### చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*చండూరు రూరల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:*





ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి అన్నారు.చండూరు మండలం లోని కస్తాల ,చండూరు మున్సిపాలి టీలోని (అంగడిపేట),గుండ్రపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకోసం టిర్ ఫౌండేషన్ సహకారంతో చలివేంద్రాలను బుధవారం ఏర్పాటు చేశారు.చలివేంద్రాలను కస్తాల గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ ,రైతుసేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న,గుండ్రపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి చంద్రికలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సుష్మ వెంకన్న మాట్లాడుతూ ఎఫ్‌సిఎస్ కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.వేసవిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ఇబ్బందులను గుర్తించి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో రైతుల కుటుంబాలకు వారు మరెన్నో కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డికి మాట్లాడుతూ తాను రైతు కుటుంబంలో జన్మించిన రైతుబిడ్డనని,రైతులు పడే కష్టాలు,బాధలను కళ్లారా చూశానని తెలిపారు.ఆరుగాలం కష్టించి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతులకు తనవంతు సహకారం అందించాలని ఉద్దేశంతో చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ వేసవిలో రైతుల దాహార్తిని తీర్చడానికి చల్లనీరు అందించడం చలా అవసరమని అన్నారు.ఈ వేడి వాతావరణంలో ధాన్యం రాశులవద్ద ఉంటూ చాలా శ్రమపడుతుంటారని,ప్రస్తుతం ఉన్న వేడిదృష్ట్యా చల్లనీరు త్రాగడంవల్ల డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండవచ్చని,శక్తిని కోల్పోకుండా ఉంటారని అన్నారు.ఈ వేసవిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వారు మంచినీటికోసం ఎక్కడికోవెళ్లి ఇబ్బందులు పడకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి చంద్రిక మాట్లాడుతూ మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకోసం చలివేంద్రాలను ఏర్పాటు చేసిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఎస్ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాస్,డైరెక్టర్ కట్ట భిక్షం, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్వాయి అమరేందర్‌రెడ్డి, లక్ష్మి,భూతరాజు ఫణి,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి వెంకట్ రెడ్డి,పిన్నింటి నరేందర్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామి,బూతరాజు శ్రీహరి,ఇరిగి రామకృష్ణ,రాజు, రఘు,సైదులు, రవి,దిలీప్, నర్సింహా,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### .వేసవిలో తాగునీటి సమస్యలేకుండా చూడాలి
### అధికారులను ఆదేశించిన కలెక్టర్

*మర్రిగూడ,16ఏప్రిల్,ప్రభాతవార్త:*





మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాలు,తండాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మర్రిగూడ కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని,స్థానిక ఎంపిడివో కార్యాలయంను నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఎంపిడివో ,సంబందిత అధికారులతో తాగునీరు,ఉపాధిహామీ ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవిలో ప్రజలు తాగునీటికోసం ఇబ్బందులు పడకూడదని,గ్రామాలు,తండాల్లో నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.తాగునీటి పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షించాలని,ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.మండల స్థాయిలో వీలుకాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మండలంలోని గ్రామాలు,తండాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాపై వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధిహామీ పథకం కింద ఎక్కువమంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలని,గుర్తించిన పనులు చేపట్టేందుకు కూలీలకు అవగాహన కల్పించాలన్నారు.ఉపాధిహామీ కూలీల రేటు, పనుల నిర్వహణలో భాగంగా జిల్లా డిఆర్‌డిప పిడి ద్వారా వివరాలు సేకరించి మర్రిగూడ ఎంపిడివో విధులపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిదంగా విధుల నిర్వహణలో కంటిన్యూ చేస్తూ ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది ఉపాధి కూలీల విధులను పర్యవేక్షించాలని ఎంపిడివోను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి ప్రభుత్వం నిర్థేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గ అధికారుల నియామకం,అలాగే 200 ఇండ్లకు ఒక అధికారి నియామకం,జాబితా పరిశీలన, తదితరఅంశాలపై అధికారులతో సమీక్షంచారు.అంతకుముందు కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఆసుపత్రిద్వారా అందిస్తున్న వైద్యసేవలపై డాక్టర్లతో మాట్లాడారు.ఆసుపత్రిలో సిబ్బంది గైర్హాజరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆసుపత్రి సూపరిండెంట్ గైర్హాజరుకావడంతో ఫోన్‌ద్వారా జిల్లా సంబందిత అధికారికి సూపరిండెంట్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసవాల తగ్గుముఖంపై ఆరా తీశారు.సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకాకుపోవడంవల్లనే ప్రసవాల సంఖ్య తగ్గిందని ఆమెఅసంతృప్తి వ్యక్తం చేశారు.తక్షణం ఆసుపత్రిలో వైద్యం అందేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి,మర్రిగూడ తహసీల్దార్ బి.శ్రీనివాస్, ఎంపిడివో జిసి మున్నయ్య, మర్రిగూడ ఎస్‌ఐ ఎం.కృష్ణారెడ్డి,ఆసుపత్రి ,ఎంపిడివో కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై అవగాహన కార్యక్రమం



*చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోర్టల్‌పై మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండలానికి సంబందించిన రైతులకు,ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మార్వో రమాకాంత్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతిపై ప్రజలకు,రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అడీషనల్ కలెక్టర్,ఆర్డీవో రమణారెడ్డిలు హాజరువుతన్నట్లు తెలిపారు.రైతులు,మండల ప్రజలు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

*చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ జివోను అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి,ఎమ్మెల్యే బాలునాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాన్సిరాం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు బావాండ్లపల్లి చెన్నయ్య బుధవారం తెలిపారు. సామాజిక ఉధ్యమ పిత,మందకృష్ణ మాదిగ గడిచిన 30ఏళ్లుగా చేసిన అద్భుతమైన పోరాటఘట్టానికి ఒక విజయంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. మాదిగ రిజర్వేషన్లు సాధించే క్రమంలో అసువులుబాసిన అమరవీరులకు ఉద్యమ జోహార్లు అర్పించారు.




## ముంపునకు గురయ్యే గ్రామాల పునరావాస స్థలాలను గుర్తించాలి



*చండూరు,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

శివన్నగూడెం రిజర్వాయర్ కింద ముంపుకు గురయ్యే గ్రామాల స్థానంలో పునరావాస స్థలాలను త్వరగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి,ఇతర అధికారులతో వివిద అంశాలపై సమీక్షించారు.ప్రాజెక్టులనిర్మాణంలో శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూసేకరణ, అంశాలను సమీక్షించారు. శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మాణంలో చర్లగూడెం,వెంకేపల్లి,వెంకేపల్లి తండాలు ముంపునకు గురవుతుండగా,వీటి స్థానంలో పునరావాస కేంద్రాల నిర్మాణానికి సుమారు 80ఎకరాల స్థలం అవసరమున్నట్లుగా గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు,రెండు రోజుల్లో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. తాగునీరు,ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, సుదర్శన్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకరణకు రైతులు సహకరించాలి: ఆర్డీవో

*చింతపల్లి,16ఏప్రిల్, ప్రభాతవార్త:*



ప్రభుత్వం చేపడుతున్న పెండ్లిపాకల ఎత్తిపోతల పథకంలో భూములు, ఇండ్లు కోల్పోయే రైతులకు,ప్రజలకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం భూసేకరణ చేపడుతుందని, భూసేకరణకు రైతులు సహకరించాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు.బుధవారం నసర్లపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 287లో భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.భూసేకరణ చేసేందుకు గ్రామంలోని రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు రైతులు భూసేకరణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్‌శర్మ,ఆర్‌ఐ సునీత,రెవెన్యూ అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

*గట్టుప్పల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయా లని సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం బుధవారం ఆ పార్టీ నాయకుడు చాపల మారయ్య అధ్యక్షతన జరిగింది.సమావేశంలో శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కరెంటు సరిగ్గా లేక పండించిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయాయని, అధికారులు తక్షణమే పంటలను పరిశీలించి తగిన నష్ట పరిహారం అర్హులకు ఇవ్వాలని కోరారు.ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయాలని,అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,సిపిఎం సీనియర్ నాయకులు చామల మారయ్య,పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,పగిళ్ల శ్రీనివాస్,అచ్చిని శ్రీనివాస్,బొట శివకుమార్,రావుల నరసింహ,కర్నాటి వెంకటేశం,ఖమ్మం రాములు,పెదగాని నరసింహ, వల్లూరి శ్రీశైలం,పరసగోని యాదగిరి,ఖమ్మం రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### అందరికీ ఆరోగ్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 16** నకిరేకల్ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని  ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు బుధవారం నాడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులో ఒక కోటి 70 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉన్నత ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించి అందరికీ ఆరోగ్యం అందించడమే ప్రధాన ధ్యేయం 95 శాతం ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగింది. ఈ నెల చివరి నాటికి పూర్తి అవుతుంది ఐదు ఆపరేషన్ థియేటర్లు అందు బాటులో ఉన్నాయి కార్పొరేట్  వైద్య తరహాలో వైద్య సేవలు అందు



బాటులోకి రాబోతున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య కేతేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంప సాటి శ్రీనివాస్ యాదవ్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్ బానోతు వెంకన్న రాచకొండ సునీల్ గౌడ్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి పోతుల రవీందర్ సైదులు గౌడ్ రాజు గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు

# బిడ్డకు మొదటి వెయ్యి రోజులు చాలా ముఖ్యం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :*





చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు మొదటి వెయ్యి రోజుల సంరక్షణ, పౌష్టికాహారం ప్రాధాన్యత, ఆరోగ్య రక్షణ, పరిశుభ్రత తదితర అంశాలపై ఏఎంఎం, అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించి మాట్లాడారు. వెయ్యి రోజులు అంటే ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఉన్న సమయాన్ని వెయ్యి రోజులు అంటారన్నారు. ఈవెయ్యి రోజుల్లో గర్భిణీ సరైన పోషకాహారం తీసుకుని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టడం ఆరోగ్యకరమన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం మొదలుపెట్టాలన్నారు. వయసుకు తగ్గ ఆహారం పెడుతూ శిశువుకు రెండు సంవత్సరాలు పూర్తయ్యేంత వరకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరకుండా తల్లులు చూసుకోవాలని వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆకుకూరలు, పాలు, గుడ్లు, మొలకలు, మునగాకు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనగలు, బెల్లం తీసుకోవాలని తెలిపారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు గర్భిణీలకు పూలు, పండ్లు, మొదలైనవి అందజేసి గాజులు తొడిగి సామూహిక సీమంతాలు నిర్వహించి ఆశీర్వదించారు. ఆరు నెలల నుండి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు హేమలత, మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు పి. లక్ష్మమ్మ, బి. శమంత, బి. ఇందిర, డి. కళమ్మ, ఎన్. భాగ్యమ్మ, ఎం. రజిత, హెచ్ఎంలు శాంతకుమారి, హేమలత, ఉపాధ్యాయులు అహల్య, రాధిక, ఆశకార్యకర్తలు బుస్సు శంకరమ్మ, నమ్ముల శశికళ, వై. సుజాత, వై. సంధ్య, ఆయా గంజి కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.




## వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ వినతి


*చిట్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిట్యాల మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దండు శ్రీను కు బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ను ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్, జయారపు రామకృష్ణ, వెంకటరాములు, గుండెబోయిన మల్లయ్య, మందడి మధుసూదన్ రెడ్డి, అమరోజు మధుసూదన్, లక్ష్మీనారాయణ, రాజు, తిరుపతయ్య తదితరున్నారు.

## మూసి ప్రాజెక్టుకు పెరిగిన వరద ప్రవాహం

*ఏప్రిల్ 16 ప్రభాతవార్త కేతేపల్లి :*



మూసి ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం పెరిగింది, హైదరాబాదు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వారం రోజుల నుంచి వర్షాలు కురవడంతో మూసి ప్రాజెక్టులో నీరు చేరాయి , ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 645 అడుగులు కాగా,.. ప్రస్తుతం 627.10 అడుగులుగా ఉంది, యూసీ ప్రాజెక్ట్ నేటి సామర్థం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1.05 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు అధికారి మధు తెలిపారు.

# తల్లిదండ్రులారా.....

# మా బాధను అర్థం చేసుకోండి!

### పది పరీక్షలు రాసిన విద్యార్థుల మనోవేదన

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 16** 20242025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం ఎప్రిల్ 2 న ముగిశాయి. ఒక విద్యార్థి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయికి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది. సాధారణంగా పాఠశాల స్థాయి వరకు తనకు ఇష్టం ఉన్నా లేకపోయినా వచ్చిన రాకపోయినా తప్పనిసరిగా అన్ని విషయాలు (సబ్జెక్టులు) తెలుగు, హిందీ ,ఆంగ్లము, గణితము, సామాన్య (భౌతిక ,జీవ ,రసాయన శాస్త్రాలు),సాంఘిక (భౌగోళిక, చరిత్ర, పౌర, అర్థ శాస్త్రాలను) చదవాల్సిందే. పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో అతనికి/ఆమెకు అభిరుచి గల విషయాలతో కూడిన కోర్సులను ఉదాహరణకు తనకు గణితంలో అభిరుచి ఉంటే ఎం పీ సీ నీ, జీవ జంతువులపై ఆసక్తి ఉంటే బైపిసిని,సామాజిక రాజకీయ విషయాల్లో ఆసక్తి ఉంటే హెచ్ ఇ సి ని, లేదంటే చదువుపై ఆసక్తి లేకుంటే ఐటిఐ, ఎం ఎల్ టి లాంటి కోర్సులలో ప్రవేశం పొంది (అడ్మిషన్) తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవడానికి అవకాశం ఉంటుంది . కానీ వచ్చిన సమస్య ఏమిటంటే తల్లిదండ్రుల చాటు బిడ్డలు( నిర్ణయాలు స్వయంగా తీసుకోలేరు) కాబట్టి ఎక్కువ శాతం మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల ఆసక్తిని గమనించకుండానే (పట్టించుకోకుండా) వారి అభీష్టాలను (కోరికలను) గతంలో వారు ఏ డాక్టరో, ఇంజనీయరో ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసరు కావాలనుకుని కొన్ని అనివార్య కారణాలు, ఆర్థిక సమస్యలతో కుటుంబ సమస్యల వల్లనో వారు తమ కోరికలను నెరవేర్చుకోలేకపోయామని అట్టి తమ అబిష్టాలను(కోరికలను) వారి అబ్బాయి/అమ్మాయి పై రుద్దుతూ నువ్వు తప్పకుండా ఎంపీసీ నే తీసుకొని గొప్ప ఇంజనీర్ కావాలనో లేదా బైపిసి నే తీసుకొని గొప్ప డాక్టర్ కావాలనో లేదా ఆర్ట్స్ గ్రూప్స్ హెచ్ ఈసీ , సి ఈ సి లాంటి కోర్సులలో ప్రవేశం పొంది ఐఏఎస్ ఆఫీసర్, ఐపీఎస్ ఆఫీసర్ కావాలని వారిపై ఒత్తిడినీ తీసుకువచ్చి వారికి ఆ కోర్సులపై ఆసక్తి ఉన్నా లేకున్నా వచ్చినా రాకున్న బలవంతంగా తాము ఆర్థికంగా బలంగా లేకున్నా సమాజంలో తమ పరువు ప్రతిష్టల కోసం ( ప్రిస్టేజ్) అప్పులు చేసి కార్పొరేట్ కళాశాలలో చేర్పించి విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతూ మనోవేదనకు గురి చేస్తున్నారు. దీంతో చాలామంది విద్యార్థులు చదువుల్లో రాణించలేక తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చలేకపోతున్నామని నిరాశకు, మానసిక ఒత్తిడికి, ఆత్మ న్యూనత భావనకు గురై కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడడం లేదు. కావున తల్లిదండ్రులు తమ పిల్లల్ని కళాశాలలో చేర్పించే ముందు వీలైతే విద్యార్థి చదివిన పాఠశాల ఉపాధ్యాయులతో ఇతర విద్యారంగ నిపుణుల సలహాలతో తగిన నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలకు మంచి జీవితాన్ని ఇచ్చిన వారవుతారు.

### వృత్తి విద్యా కోర్సులపై దృష్టి సారించండి : విద్యారంగ నిపుణులు

సాధారణంగా ఒక తరగతి గదిని తీసుకుంటే దాదాపుగా 50 శాతం మంది యావరేజ్ మార్కులతో ఉత్తీర్ణులయ్యే వారే ఉంటారు. అలాంటివారికి సాధారణ చదువులు కాకుండా వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశం కల్పించాలని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించినట్లయితే అతి తక్కువ సమయంలోనే (సమయం వృధా కాకుండా) ఏదో ఒక రంగంలో విద్యార్థి స్థిర పడడానికి అవకాశం ఉంటుంది.

### విద్యా రంగ నిపుణుల అభిప్రాయాలు/సలహాలు:

### తల్లిదండ్రుల అభిష్టాలను తమ పిల్లలపై రుద్దకండి:

**(4)** సి.హెచ్. సుధాకర్ రెడ్డి -విశ్రాంత గణిత ఉపాధ్యాయులు

పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఫలితాలు రాగానే విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్భాటం అంత ఇంత అని చెప్పలేము. తాము విద్యార్థి దశలో





చదవలేని కోర్సులను పిల్లలపై రుద్ది పూర్తి చేయించాలని వారికి ఇష్టం ఉన్నదా లేదా అని చూడకుండా డబ్బును కుమ్మరించి చివరకు అప్పుల పాలై పిల్లలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తారు. ఆశ ఉండడంలో తప్పేం లేదు కానీ పిల్లవాని ఇష్టా ఇష్టాలకు సంబంధం లేకుండా చేయడమే ఇబ్బంది కరం. తల్లిదండ్రులు ఆలోచించ వలసిన విషయం ఏమిటంటే ,విద్యార్థుల గురువులను కలిసి విద్యార్థుల స్థాయిని బట్టి ,వారి కోరికలను బట్టి, స్వేచ్ఛగా తను కోరుకున్న కోర్సులలో



చేర్పించినట్లయితే మంచి ఫలితాలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. అదేవిధంగా ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకుని ముందుకు వెళ్లాలి. ప్రస్తుతము చదువుకునే విద్యార్థులకు అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి- పాలీసెట్, టీ జి ఆర్ జె సి (ఇంటర్), సర్టిఫికెట్ కోర్సులే కాకుండా వృత్తి విద్య కోర్సులు: ఐటిఐ లాంటివి తక్కువ డబ్బుతో తొందరగా సొంత కాళ్లపై బతకటానికి అవకాశాలు గల కోర్సులు అందుబాటులో ఉన్నవి.“చదివేది పిల్లలు, చదివేది తల్లిదండ్రులు కాదు“ఇది అందరూ గుర్తుంచుకొని మెలగాల్సిందిగా కోరుతున్నాను.

# వెలిశాల గ్రామానికి కాబోయే సర్పంచ్ కుంభం సతీష్ గౌడ్

గత ఆరు సంవత్సరాల నుండి ప్రజల వద్దనే ఉంటూ.

సేవ అవకాశం ఇస్తే మరింత సేవ చేస్తా.







**తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభావత వార్త.** తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామ సర్పంచిగా ప్రజలు అవకాశం ఇస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆ గ్రామానికి చెందిన కుంభం సతీష్ గౌడ్ తెలిపారు. ఈయన గతంలో సర్పంచ్ గా మరియు ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి చవిచూశారు ఆర్థికంగా ఎంతగానో నష్టపోయినప్పటికీ సమస్యలన్నీ దిగమింగుకొని ఆటుపోటులకు ఎదురెళ్లి కూడా ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ సేవ చేస్తూ ముందుకు వెళ్తున్నారు అదే కాకుండా ఆయన గతంలో ప్రజలకు సియం సహాయ నిది నుండి గత 15 సంవత్సరాల నుండి కూడా దాదాపుగా 100 కుటుంబాల వరకు 76 లక్షలు రూపాయలు సాంక్షన్ చేపించి చెక్కుల ద్వారా అంద చేయడం జరిగింది అదే కాకుండా నిమ్స్ హాస్పిటల్లో జాయిన్ అయిన వారికి 20 కుటుంబాల వరకు ఎల్ ఓ సి లు కూడా ఇప్పించి 20 లక్షల వరకు సహాయం చేసి అతని మానవత్వాన్ని చాటుకున్నాడు ఎవరికీ ఆపద వచ్చిన అక్కున చేర్చుకుంటూ ఉన్నాడు నిరుపేద కుటుంబాలకు చావులు కు దశదినకర్మలకు ఏ ఆపద ఉన్న నేనున్నానంటూ వారి కుటుంబాలను పరామర్శించి ఐదు నుండి పదివేల వరకు 50 కిలోల బియ్యంతో పాటు వారి అవసర నిమిత్తం తనకు తోచినంత సాయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నాడు అతను ఆ సమయానికి ఆ గ్రామాలలో ఉన్న లేకున్నా అతని స్నేహితుల ద్వారా అతని భార్య ద్వారా గ్రామాలలో ఆర్థిక సాయం చేసుకుంటూ వెళ్తున్నారు ఈ క్రమంలోనే గ్రా వ ం ం లో దాదాపుగా చాలామంది నిరుపేదలకు కుటుంబాలకు సాయం చేసి నేనున్నానంటూ ఎంతో మనసున్న వ్యక్తిగా వారి మనసులో నిలిచిపోయాడు ఇదే కాకుండా వెలిశాల గ్రామాన్ని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి అయ్యే విధంగా చేస్తానని తను హామీ ఇస్తున్నారు ఇతను ఒక సోషల్ కార్యకర్తగా ప్రజలకు వారి మనలను పొందుతూనే ఉంటూ నేడు రాజకీయంగా అయితే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందని రాజకీయాల్లోకి అడుగు పెట్టాడు గత 15 సంవత్సరాల నుండి రాజకీయాలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆరు సంవత్సరాల క్రితం సర్పంచిగా పోటీ మరియు ఎంపీటీసీగా పోటీ చేసి తక్కువ మెజార్టీతో ఓడిపోయిన ఈ క్రమంలో ఆయన ఆర్థికంగా చాలా వరకు నష్టపోయాడు అయినా కూడా కృంగిపోకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలకు తనకు తోసినంత సహాయం చేసుకుంటూ నేనున్నానంటూ పేదవాడికి భుజము తడుతూ ముందుకెళ్తున్నారు ఈయన గతంలో గౌడ సామాజిక వర్గానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని వెలిశాల ఎక్స్ రోడ్లో పెట్టి అప్పటి మినిస్టర్ మరియు ఎమ్మెల్యేలను పిలిచి ప్రారంభించారు ఆ విధంగా గౌడ సామాజికానికి దగ్గరనే ఉంటున్నాడు అదొక్కటే కాకుండా గ్రామంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరితో మమేకమై ఆదర అభిమానంతో ముందుకెళ్తున్నాడు ఇదే క్రమంలో ఏ ఒక్క వర్గానికి సంబంధం లేకుండా అందరితో సంబంధాలు పెట్టుకుని నేనున్నానంటూ ముందుకు పోతున్నారు కులాల విషయానికొస్తే ఏ కులంతోనైనా మంచి సంబంధాలతో మంచి మనసున్న వ్యక్తిగా పేరుపొంది ఉన్నాడు గత ఆరు సంవత్సరాల లో దాదాపుగా ప్రతి కుటుంబంలో అతను చేసిన సమయం ఉంటుందని చెప్పుకోవచ్చు ఇదే కాకుండా పట్టణాలలో గ్రామం నుంచి ఎవరు వచ్చినా వారిని అక్కున చేర్చుకుని తను ఎంతో కొంత సాయం చేసి పంపించే మనసున్న వ్యక్తి ఇలాంటి వ్యక్తి ఆ గ్రామానికి సర్పంచ్ అయితే రానున్న రోజుల్లో ఆ గ్రామం గతం కంటే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని గ్రామంలో చర్చించు కుంటున్నారు. అవ కాశం ఇసే సేవ చేస్తా. గతం లో ప్రజలు అవకాశం ఇవ్వలేదు అయినా నేను ప్రజల వద్దనే ఉంటున్నాను రానున్న స్థానిక సంస్థలో అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేయడానికి నేనున్నానని సతీష్ గౌడ్ చెప్పున్నారు రిజర్వేషన్ బీసీ అయినా జనరల్ అయినా బీసీ లేడీ అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి తో పాటు పేద ప్రజలకు సేవ చేయడానికి నేను ముందుంటానని ఆయన తెలిపారు.

# రజతోత్సవ సభకు ఉద్యమంలా కదలి రావాలి

గుంటకండ్ల జగదీశ్ రెడ్డి , ఎమ్మెల్సీ కోటిరెడ్డి,

జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలంతా ఉద్యమంలా కదలిరావాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. పట్టణంలో విష్ణు కాంప్లెక్స్ లో ఉన్న ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కేటీఆర్ పిలుపుతో స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు పార్టీ శ్రేణులంతా సిద్ధమవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలతో మోసపోయిన ప్రజలు ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రజలంతా సంఘటితం అయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలో అందరి కష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. గొప్ప నాయకత్వాన్ని కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి దూరం చేసుకున్నామని ప్రజలు బాధపడుతున్నారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. చందంపేట మండలం కంబాలపల్లి మాజీ ఎంపిటిసి తో పాటు పలువురు, డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి వారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, వాడిత్య రమేష్ నాయక్,పల్లా ప్రవీణ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన మెండె లక్ష్మయ్య గారి కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు వల్లపు రమేష్ యాదవ్, నరిగె గణేష్, నరిగె వెంకన్న, వల్లపు శంకరయ్య, అర్జున్, కన్నెబోయిన మధు, నరిగె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెనిగండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 16



నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన విద్యార్థులు ఇటీవల ప్రకటించిన టీజీ సెట్ 2025 ఫలితాలలో ప్రాథమిక పాఠశాల వెనిగండ్ల విద్యార్థులు ఉన్నత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల నుండి పదిమంది విద్యార్థులు పరిషత్ హాజరు కాగా వీరిలో ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో 7 గురు విద్యార్థులు సాధించారు.1. ఎం. దీక్షిత,2. ఎస్. మనస్విని,3. శి శశిధర్, 4. ఎం భాను ప్రకాష్,5 ఎం కీర్తన,6. సిహెచ్. రిషిత,7. ఎం ప్రణతి సీట్లు సాధించారు. ఈ విద్యార్థులను ఉపాధ్యాయులు ఎం రుక్మారెడ్డి, ఎల్ రవికాంత్, ఏ విక్రం, ఏ ఏ పీసీ చైర్మన్ సభ్యు లు అభినందించారు. ఈ ఫలితాల పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పశువుల సంత వీధిలో అగ్నిమాపక వారోత్సవాలు

హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 16:



అగ్నిమాపక వారోత్స వాల లో భాగంగా బుధవారం హాలియా పశువుల సంత బజారులో అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంట్లో గ్యాస్ మరియు అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు తగు జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలో అనేది అవగాహన కల్పించారు. కార్యక్రమం లో హాలియా లీడింగ్ ఫైర్మన్ కోటేశ్వర్ రావు , సురేందర్, పాలయ్యా, శంకర్, నాగరాజు, సాయికిరణ్, మోహన్ , జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలతో మూతపడుతున్న కళాశాలలు

**-పదో తరగతి కే పరిమితం కానున్న పల్లె విద్యార్థుల చదువులు**

**- ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వబోమని ప్రకటించాలన్న కళాశాల నిర్వాహకులు**

**- నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతున్న పాలకులు**





*రాజాపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

గత, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్న తీరుతో సొంతంగా ఉపాధి కల్పించుకొని కళాశాలలు ఏర్పాటు చేసుకొని పల్లె ప్రాంతాల్లోని విద్యార్థులకు ఇంటర్ విద్యను అందిస్తూ గౌరవంగా జీవనం కొనసాగిస్తున్న నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టే విధంగా విధానాలు కొనసాగుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏటా జూనియర్ కళాశాలల నిర్వహణ సంఖ్య వేగంగా తగ్గిపోవడం తో గ్రామాల్లో పేద సామాన్యుల పిల్లలు పదవ తరగతికి పరిమితమై పోవడం, నిరుద్యోగులు రోడ్డుమీద పడుతున్నారు. పాలకులు వ్యవహరిస్తున్న తీరుతో గ్రామీణ పిల్లల ఉన్నత చదువులకు అడ్డంకి, కళాశాలలు ఏర్పాటు చేసుకున్న నిరుద్యోగుల ఆర్థిక వనరులపై దెబ్బ పడుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ కళాశాలలు, 33 సెక్టర్ కాలేజీలు, 20 ప్రైవేటు కాలేజీలు ఉన్నాయి గతంలో 40 కాలేజీలు ఉండగా ప్రస్తుతం 15 కాలేజీలు మాత్రమే కొనసాగే పరిస్థితులు ఉన్నాయి. పలు కారణాలవల్ల అనేకమంది హైదరాబాదు పట్టణ ప్రాంతాలకు చదువు కోసం వెళుతుండగా, మరికొందరు ప్రభుత్వం ఏర్పాటుచేసిన గురుకులాలు మోడల్ కాలేజీలు కేజీబీవీ లాంటి సెక్టార్ కాలేజీలలో చేరుతుండగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ మంజూరి లేకపోవడంతో ప్రైవేటు కళాశాలలో మూత పడడంతో పాటు, పలు కాలేజీలు తక్కువ సంఖ్యతో కొనసాగుతున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం కూడా మరో ఐదు కళాశాలలు మూతపడే పరిస్థితులు ఉండగా రాజపేటలో ఉన్న శ్రీ సరస్వతి జూనియర్ కళాశాల కూడా అదే బాట లో ఉంది. మరికొన్ని కళాశాలలో నష్టాలతో కొనసాగుతుండగా యాజమాన్యం అప్పుల పాలవుతున్నారు. మూడు సంవత్సరాలుగా గత, ప్రస్తుత పాలకులు ఫీజు రియింబర్స్మెంట్ మంజూరి చేయలేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు యాజమాన్యాలు చెబుతున్నాయి. కళాశాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారడంతో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ఉన్న ప్రోత్సాహం పూర్తిగా తగ్గడంతో ప్రస్తుత కళాశాలల పరిస్థితులు దీనంగా మారాయి. మరో రెండు సంవత్సరాలు ఇలాగే కొనసాగితే జిల్లాలోని అన్ని ప్రైవేటు కళాశాలు మూతపడే పరిస్థితిలు ఉన్నాయని నిరుద్యోగులైన నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రైవేటు కళాశాలల మనుగడ కోసం నిర్ణయాలు తీసుకుని ప్రోత్సహించాలని కోరుతున్నారు.

ప్రైవేటు కాలేజీలు మూతపడుతున్న విషయం వాస్తవమే..... డి ఐ ఈ ఓ రమణి : యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి సంవత్సరం జూనియర్ ప్రైవేట్ కళాశాలలు మూతపడుతున్న విషయం వాస్తవమేనని డిఐఈఓ రమణి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 ప్రభుత్వ 33 సెక్టార్ 20 ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఉన్నాయని మొత్తం 12, 380 మంది విద్యార్థులు దాదాపు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ కాలేజీలలో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహపడుతుండగా, సెక్టార్ కాలేజీల ఏర్పాటుతో, ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో రాకపోవడంతో ప్రైవేటు కాలేజీలపై ప్రభావం పడిందని ఆమె వివరించారు. అర్హత గల లెక్చరర్లతో విద్యాబోధన కొనసాగుతుండగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలు ఉచిత విద్యాబోధన ప్రభుత్వ విద్యాసంస్థల వైపు పిల్లల్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. జిల్లాలో అన్ని పక్కాభవనాలు ఉండగా దాదాపు 250 మంది లెక్చరర్లు ఉన్నారని కొత్తగా 16 మంది జూనియర్ కాలేజీ లెక్చరర్లు విధుల్లో చేరారని వివరించారు.

ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించమని ప్రకటించాలి.... ఏపీ జేఎంఎ రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లేశం : మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో కళాశాలల కొనసాగింపు అతి కష్టంగా మారిందని ఇట్టి ప్రధాన కారణంతో అనేక కళాశాలలు మూతపడ్డాయని ఏపీజేఎంఎ అధికార ప్రతినిధి మల్లేశం తెలిపారు. గతంలో 45 కళాశాలలు ఉండగా ప్రస్తుతం 15 వరకు పడిపోయాయని చెప్పారు. కేజీబీవీ మోడల్ గురుకుల విద్యాసంస్థలతో, ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడంతో నిరుద్యోగులు నెలకొల్పుకున్న కళాశాలలు మూతపడుతున్నాయని గ్రామీణ పిల్లలు ముందు చదువులకు వెళ్లలేకపోవడంతో, నిరుద్యోగ యువత రోడ్డున పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించబోమని ప్రకటిస్తే విద్యార్థుల వద్ద నుండి ఫీజులు వసూలు చేసి కళాశాలలు కొనసాగించుకుంటామని మల్లేశం చెప్పారు. పరిస్థితులు ఇలాగే ఉంటే మిగిలిన కళాశాలలు కూడా మూతపడను ఉన్నాయని ఆయన జోష్యం చెప్పారు. విద్యార్థులతో నిరుద్యోగులతో పాల గురించి చెలగాక మాడొద్దని ఆయన కోరారు. పల్లె ప్రాంతాల్లో ఉన్నత చదువుల కోసం తాము చేస్తున్న కృషిని అడ్డుకోవడం ఎంతవరకు న్యాయమని మల్లేశం ప్రశ్నించారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి అదనపు కలెక్టర్ పి. రాంబాబు**

*మునగాల ఏప్రిల్ 16 ప్రభాతవార్త*





ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ నందు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. బుధవారం మునగాల మండలం కేంద్రంలోని ఎస్సి బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ నందు బాలికలకు అన్ని వసతులు కల్పిచాలని ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంట గదిని పరిశుభ్రముగా ఉంచుకోవాలని అన్నారు. కూరగాయలు, పాలు ఎప్పుడు తాజాగా ఉండే విధముగా చూసుకోవాలని సరుకులు, కూరగాయలు వెలుతురూ తగిలే ప్రదేశంలో నిల్వ చేసుకోవాలని ఆదేశించారు. జడ్.పి యస్ యస్ స్కూల్ ను సందర్శించి పిడిఎస్ బియ్యమును పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం ద్వారా వండిన అన్నం పెట్టాలి అని అన్నారు. అనంతరం మండల పరిధిలోని భారఖత్ గూడెం ఐ కే పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. సెంటర్ ఇంచార్జిని ప్రతిరోజు ధాన్యం తీసుకువచ్చే రైతుల వివరాలు నమోదు రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు అదేవిధంగా మ్యాయిచరు పరిశీలించి నమోదు చేయాలని ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కాంటావేసి ధాన్యమును మిల్లులకు తరలించాలని తెలిపారు. సెంటర్ లలో ధాన్యాన్ని ఉంచరాదని, అకాల వర్షాలు ఉన్నందున ధాన్యం రాశులపై తడవకుండా పట్టాలు కప్పే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ శ్వేత, ఏ ఈ ఓ రేష్మ పి ఎస్ ఎస్ సి ఓ బసవయ్య, సెంటర్ ఇంచార్జ్ సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌ను కలిసిన నగేష్

*మర్రిగూడ,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ శాసనమండలి ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లో నామాపురం మాజీ ఎంపిటిసి ఊరిపక్క సరిత నాగేష్ బుధవారం ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ




*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్ప త్రిలో రోగుల సౌకర్యం కోసం వీల్ చైర్‌ను బుధవారం పట్టణ వాసవి, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల ఆధ్వర్యంలోఆస ్పత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రవిలకు అందజేశారు. ఈ సందర్భంగా దాత వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి, వాసవి క్లబ్ అ ధ్యక్షుడు కరాలపాటి పాపారావులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తునా ్నమని, ప్రభుత్వ ఆస్పత్రిలో వృద్ధులకు, వికలా ంగులకు ఉపయోగపడేందుకు వీల్ చైర్‌ను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంక టేశ్వర్లు,పొలిశెట్టి వెంకటేశ్వర్లు,బూరు శ్రీనివాసరావు,ఉప ్పలంచు సతీష్, గుడిపాటి ప్రవీణ,స్వామిగోపి,మాశెట్టి చిరంజీవి,చల్లా నిత్యశ్రీ,భూపతి శృతి,వరలక్ష్మి,పావని, గీత పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణరెడ్డికి సన్మానం



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డిని బుధవారం ఆయన నివాసగృహంలో కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, ఇతర కాంగ్రెస్ నేతలు పూలమాలలు,శాలువాలు కప్పి ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జు న్‌రావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి దంపతులకు అత్యంత సన్నిహితులుగా ఉండే లక్ష్మినారాయణరెడ్డి బార్‌అసోసియేషన్ అధ్యక్షుడిగా మరోసారి ఎంపిక కావడం అభినందనీయమని, భవిష్యత్‌లో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు కోలపూడి యోహాన్,ఎడవెల్లి వీరబాబు,నాయకు లు కుక్కల వెంకన్న,చలికంటి గణేష్ పాల్గొన్నారు.

## రక్షణ గోడలేని ట్రాన్స్‌ఫార్మర్

**అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణాలు హరీ...**



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని లింగగిరి రోడ్డులోగల పీర్ల చావిడి వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు చుట్టూ రక్షణగోడ లేకుండా ప్రమాదకరంగా ఉంది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉన్న చిన్నారులు, వృద్ధులు, మూగ జీవాలు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. నిత్యం వేలాది మంది ప్రయాణించే చౌరస్తా కావడంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో చిన్న పిల్లలకు అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయనిస్థానికులు వాపోతున్నారు. అలాగే పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సైతం ప్రమాదకరంగా ఉందని, రెండుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్‌లకు ప్రమాదాలు జరగకుండా వాటి ఎత్తు పెంచి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# 19న ఉమ్మడి అదివాసుల హక్కుల సదస్సును విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

మధ్య భారతదేశంలో అదివాసులపై హత్యాకాండను నిరసిస్తూ నల్లగొండ పట్టణంలో ఈనెల 19న ఉమ్మడి అదివాసుల హక్కులపోరాట సంఘీభావ సమితి అధ్వర్యంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని సమితి సభ్యులు కోరారు. బుధవారం మిర్యాలగూడలో మానవహక్కులవేదిక నాయకులు పి. సుబ్బారావు అధ్వర్యంలో కరపత్రాల అవిష్కరణఅనంతరం అయన మాట్లాడారు. రాజ్యాంగ విలువలు, అదర్శాలు సంక్షోభంలో పడిపోయాయని, ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలోపడిపోయిందన్నారు. మధ్య భారతంలో 18 రకాల ఖనిజ సంపద ఉందని, బడా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు అదివాసిలపై హింసాకాండను ప్రోత్సహిస్తూ తరుముతున్నారన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాల అండతో చత్తీష్‌ఘడ్ సిఎం హత్యాకాండను కొనసాగిస్తున్నారని అరోపించారు. దీన్ని ఖండిస్తున్న మేధావి వర్గంపై తీవ్ర వత్తిడి, అక్రమ అరెస్ట్ చేస్తున్నారని,



ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కో-అర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, డిటిఎఫ్ నాయకులు వై. బిక్షమయ్య, డి. గణేష్, విద్యావంతుల వేదికనాయకులు మౌజంహుస్సేన్, ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు బి. రామయ్య, కిరణ్మయి, కుందా శ్రీనివాస్, ఎండి ఖాదర్ తదితరులుపాల్గొన్నారు.

## వ్యాధుల బారిన పడకుండా పశు సంపదను కాపాడుకోవాలి

### -పశుసంవర్ధకశాఖ ఏడి డాక్టర్ శంకర్‌రావు

*మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రధానమైన పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు పశు సంపదను వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని మిర్యాలగూడ పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులుడాక్టర్ శంకర్‌రావు అన్నారు. ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాకరణ కార్యక్రమంలో భాగంగాబుధవారం మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డిగూడెం, రాంనగర్‌బంధం, ఏడుకోట్లతండాల్లో పశులకు మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవితో కలిసి టీకాలు వేసినట్లు తెలిపారు. 614 పశువులకు టీకాలు వేశామని, ఈనెల 17న తుంగపాడ్, సుబ్బారెడ్డిగూడెం గ్రామాల్లో టీకాలు వేయనున్నట్లు డాక్టర్‌దుర్గారమాదేవి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వర్‌ప్రసాద్, జెవిఓ జానీపాషా, కృష్ణ, ఎల్‌ఎస్ఎ శ్రీకాంత్, సుభానా, రమ్య, నాగేందర్, నాగరాజు, ఓఎస్ నర్సయ్య, నారాయణ, శ్రీను, ప్రభాకర్, సందీప్, విజయేందర్, అశోక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో ఎలాంటి తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక కార్యాచరణతో అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ తదితర మంచినీటి వనరుల నిర్వహణపై అప్రమత్తంగా ఉండి అవసరమైన మరమత్తులు చేపట్టాలన్నారు. వ్యవసాయ పనులు ముగిసినందున గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి అడిగిన ప్రతి కూలీకి పని కల్పించడంతోపాటు లేబర్ రిపోర్టును పెంచాలన్నారు. పని ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు ఉపాధి హామీ సిబ్బంది అధికారులు పరిశీలించి, పర్యవేక్షణ చేసి కూలీలకు గరిష్ట వేతనం పడేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు వారికి వేతనాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఈసీ శంకర్, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, సతీష్ రెడ్డి ఆదాస్ శ్రీనివాస్, పరంధాములు, రాధిక, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులున్నారు.


## ఆర్. పోషణ్ పక్వాడ ప్రాధాన్యతను వివరించండి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణలో అప్రమత్తతతో కూడిన అవగాహన అవసరమని దామరచర్ల సీడీపీఓ చంద్రకళ అన్నారు. పోషణ్ పక్వాడ పక్షంలో భాగంగా బుధవారం మండలంలోని సత్యనారాయణ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 1000 రోజుల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మాలో త్ సంజయ్, సూపర్వైజర్ విజయలక్ష్మి ౖ, అంగన్వాడి టీచర్ శ్రావణి, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ముందస్తు వ్యాధుల నివారణకే టీకాలు.



*త్రి పురారం. ప్రభాతవార్త.*

పశువులకు సోకే గాలికుంటు తదితర వ్యాధుల నివారణ కొరకు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని చండూరి నాగేంద్ర, సంకల మద్ది శశికళ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంతో పాటు నీలా యి గూడెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో పశువైద్య సిబ్బందితో కలిసి వారు 4 తెల్లజాతి 206 నల్లజాతి పశువులకు టీకాలు వేశారు. సిబ్బంది రాం కోటి, ఆసిమ్, పశుమిత్ర రేణుక తదితరులున్నారు.

## పెండింగ్ వేతనాల్ని వెంటనే మంజూరు చేయాలి.

త్రిపురారం. ప్రభాతవార్త: జనవరి నుండి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని క్షేత్రసహాయకుల కమిటీ( ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘం ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సంఘం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు నగిరి వెంకన్న, లక్ష్మయ్యలు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ఉద్యోగ బాధ్యత కల్పించి పే స్కేల్ వర్తింప చేయాలని, పథకంలో పనిచేస్తున్న అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే తమకు కూడా ఎఫ్.టి.ఈ వర్తింపజేసి 25 వేల వేతనం అందించాలన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు అందించి విధి నిర్వహణలో మరణించిన తమ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని, 4779 సర్క్యులర్ రద్దు చేసి తొలగించిన క్షేత్ర సహాయకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు మేకల సైదులు కళమ్మ తదితరులున్నారు.




## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిహాకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లీలాకుమారి అన్నారు. బుధవారం మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అదేశానుసారంసాన్థిక ఎన్‌ఎస్‌పి క్యాంపు సెక్టార్ సంతోషనగర్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు , లబ్దిదారులకు వివిధ రకాల పౌష్టికాహారప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లతీఫాసుల్తానా, పద్మావతి, లక్ష్మి, రజిని, స్వరూప, సుధా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి

### -పట్టణ అధికారప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న టిఆర్‌ఎస్(ప్రస్తుత బారాస) అవిర్భావ ( విజయవంతం చేయాలని మిర్యాలగూడ పట్టణ టిఅం ఎస్ అధికారప్రతినిధి పిన న్నబో యిన శ్రీనివాస్‌యాదవ్ అన న్నారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ స్వరాష్ట్ర అకాంక్షతో అవిర్భవించినఉద్యమ పార్టీ బారాస అధికార పక్షమైన, విపక్షమైన ప్రజా పక్షంగానే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంప్రధాన ఏజెండాగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కొరకు పోరాడుతుందన్నారు. రజతోత్సవ మహాసభల్లో పార్టీ పటిష్టత ప్రజా ఉద్యమ నిర్మాణం కొరకు అధినేత కేసిఆర్ దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. పార్టీ క్యాడర్ ఎలాంటి అందోళన చెందకుండా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రధాన ప్రతిపక్షంగాబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ వారికి అండగా ఉండాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

### -టౌన్-2 ఏఈ రవీందర్‌రెడ్డి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*




మిర్యాలగూడ పట్టణంలో 33/11కెవి ఎఫ్‌సిఐ సబ్‌స్టేషన్ నుండి వచ్చే హనుమాన్‌పేట ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఈనెల 17న ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు హనుమాన్‌పేట, రెడ్డికాలనీ, నాగార్జునగర్, డీ-మార్ట్, మోడీ ప్రార్టీన్, గాయత్రినగర్, ముత్తిరెడ్డికుంట ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ టౌన్-2 ఏఈ ఎన్. రవీందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ నిర్ధేశిత ప్రాంతంలో 33/11 కెవి టౌన్ సబ్‌స్టేషన్ నుండి వచ్చే అశోక్‌నగర్ ఫీడర్ కింద మరమ్మతుల కారణంగా అశోక్‌నగర్, సంతోష్‌నగర్, వాసవినగర్ కాలనీకి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అయన తెలిపారు. అయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించి మెరుగైన నాణ్యమైన సేవలు పొందాలన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్లో పాత సిబ్బందినే కొనసాగించాలి



*గరిడేపల్లి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :*

నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లో గత 30 నుండి 40 సంవత్సరాల క్రితం నుండి పనిచేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి కష్టపడి పనిచేసిన సిబ్బందిని పక్కకు పడవేసి ఏజెన్సీ పేరుతో కొత్త సిబ్బందిని నియమించడం అన్యాయమని ఆయన విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్లలో అనేక అనుభవాలు చూసిన పాత సిబ్బంది రైతులకు అండగా ఉంటూ. కష్టపడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణలో బాధ్యత వహించిన వారిని కాదని కొత్త వారిని నియమించడం ప్రభుత్వానికి తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునఃప రిశీలన చేసి కొత్తగా ఎంపిక చేసిన ఏజెన్సీని రద్దుచేసి పాత వారిని యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి యానాల సోమయ్య, రైతు సంఘం నాయకులు అంబటి భిక్షమయ్య, అంబటి వెంకటయ్య, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, నారాయణ, శ్రీనివాస్, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన




*మేళ్లచెరువు ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

మేళ్లచెరువులో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమానువెంకటరెడ్డి మాట్లా ్లడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఉదయం విద్యార్థులకు రాగిజావ, మధ్యాహ్నం మంచి నాణ్యవంతమైన భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుపుస్తకాలు, ఉచిత దుస్తులు, డ్రస్ కో డ్ అందజేస్తున్నామని, విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానంతోపాటు పాఠశాలలో అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నామ ని, విద్యార్థుల పట్ల ప్రతినిత్య ం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని అన్నారు. విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి సౌకర్యాలన్నీ సద్వినియోగం చేసుకొని ఉన్న త స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పొనగండ్ల నారపురెడ్డితోపాటు ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకష్ట హర చతుర్థి, అర్చనలు, అభిషేకములు

*మేళ్లచెరువు ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న విఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయ ంలో బుధవారం సంకష్ట హర చతుర్థి సంద ర్భంగా గణపతిస్వామి వారి ప్రత్యేక అర్చనలు, పంచామృత అభిషేకములు, లక్ష్మి గణపతి హోమములు, దైవ నామస్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్శర్మ, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవశివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 16 :*

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెడ్ వర్క్స్ జి. బి ఎన్ రావు అన్నారు.. బుధవారం మండలంలోని దొండపాడు గ్రామం వద్ద గల జువారి పరిశ్రమలోని సీతాపురం ప్లాంట్ ఉద్యోగులు ఫైర్ సర్వీస్ వారం 2025 సందర్భంగా కార్మికుల కొరకు ఫైర్ ఫైటింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. అందుబాటులో ఉన్న ఫైర్ ఫైటింగ్ పరికరాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు.. ఈ కార్యక్రమానికి బి.ఎన్ రావు ముఖ్యులుగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడారు. పరిశ్రమల్లోనే కాకుండా, పరిశ్రమ పరిసరాల్లో కూడా అగ్నిప్రమాద నివారణ, రక్షణ చర్యలు అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాద నివారణ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, అవసరమైన చోట అగ్నిప్రమాద రక్షణ చర్యలు అమలు చేయాలని సూచించారు. అనంతరం డిప్యూటీ జనరల్ మేనేజర్ - కరీముల్లా మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీపై అవగాహన కలిగి ఉండటం, పని ప్రదేశంలోను, వ్యక్తిగత జీవితంలోను అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని తెలిపారు., ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఫైర్ సేఫ్ వాతావరణాన్ని కల్పించడంలో చురుకుగా పాల్గొనాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో, ఉద్యోగులు, సెక్యూరిటీ ఇంచార్జి, కార్మికులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :*

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణ చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను అన్నారు బుధవారం పట్టణము లోని సిఐటియు ఆఫీస్ దగ్గర దిన కూలీల గేట్ మీటింగ్లో ఆయన మాట్లాడుతూ కూలీలు మధ్యతరగతి ప్రజలు చాలీచాలని ఆదాయంతో నిత్యావసర వస్తువుల కొనుగోలు చేయటానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంటనూనెలు, పప్పు ధాన్యాలు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన పేద మధ్యతరగతి ప్రజలపై భారం పై మోయలేని భారం పడిందన్నారు. పండగ వస్తే పేద ప్రజలు వస్తువులు కొనే పరిస్థితి లేదని అన్నారు. అధిక ధరలను అదు పు చేయవలసిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మరోవైపు వంట గ్యాస్ ధర 50 రూపాయ లు పెంచి ప్రజలపై మోయ లేని భారం మోపారని విమర్శించారు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరుగారెంటీలు అమలు చేయా లని లేకుంటే రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరా డేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్ర మంలో ఇంటి తిరపయ్య, చింతల వెంకటమ్మ, మోదాల గోపమ్మ చింతల మంగమ్మ, నాగవల్లి, మంగ, చంద్రకళ సైదమ్మ భారత మ్మ పార్వతి, రమణ, సైదమ్మ పద్మ, శారద, నాగలక్షి మ్మ, వీరమ్మ పాల్గొన్నారు

## కమ్యూనిటీ హాల్ కు స్థలం కేటాయించాలి

*హుజుర్నగర్,(గరిడేపల్లి) ఏప్రిల్16, ప్రభాతవార్త :*



పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ కాలనీలో మినీ కమ్యూనిటీహాలు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కాలనీ వాసులు బుధవారం హైదరా బాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. తమ కాలనీ చాలా ఏళ్ల క్రితం ఏర్పడిందని కాలనీలో నివసించే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కమిటీని వేసుకొని పలు కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రికి వివరించారు. కాలనీలో 3వందల ఇండ్లు ఉన్నాయని సుమారు రెండు వేల జనాభా ఉందని వారిలో అన్ని వర్గాలకు ప్రజలు ఉన్నారని చెప్పారు . కాలనీలో మున్సిపల్ లేఔట్ స్థలాలు ఉన్నాయని వాటిల్లో ఒక స్థలాన్ని కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయిస్తే కమ్యూనిటీ హాల్ నిర్మించుకుంటామని పేర్కొన్నారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చిన వారిలో కాలనీ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ తాటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ ఎన్ రాజు, ఈదుపుగంటి సుబ్బారావు

# హుజూర్ నగర్ వార్త

## ఆర్ట్ కళాకారుల కు సన్మానం

*నేరేడుచర్ల ఏప్రియల్ 16 ప్రభాతవార్త*



ఆర్ట్ కళాకారుల దినోత్సవం సందర్భంగా వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్ట్ కళాకారులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఆర్ట్ కళాకారులుఇ. చందు, ఆర్ సురేశ్ ఎ భరత్ లకు వాసవీ క్లబ్ జిల్లా చైర్మన్ కొత్తా లక్ష ్మణ్ శాలువాలు కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో మార్పులు చోటుచేసుకున్న కారణంగా ఇదే వృత్తి కొనసాగిస్తున్న ఆర్టిస్టులకు ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజు, ఉప్పల పుల్లయ్య, చెరకు రాము, లక్ష ్మణ్, ప్రసాద్, వెంకట నర్సయ్య, శ్రీను పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం సన్న బియ్యం



*నేరేడుచర్ల ఏప్రిల్ 16 ప్రభావత వార్త*

దేశంలో ఏ రాష్ట్రంలో పంపిణీ చేయని విధంగా రాష్ట్ర ప్రభుత్వంరేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నిరు పేదలకు వరమని నేరేడుచర్ల కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బచ్చలకూరి సుగుణ ప్రకాష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితలం అన్నారు. బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డులో లబ్ధిదారులతో సన్న బియ్యం తో భోజన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ. భారతదేశ చరిత్రలో సన్న బియ్యం పథకం అద్భుతమని పేర్కొన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం పట్ల నిరుపేదలు మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క రమాదేవి కొణతం మంజుల తాళ్ల లావణ్య గంట ఝాన్సీ నాగమణి శైలజ గంగమ్మ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భరతి పై అవగాహన సదస్సు

*నేరేడుచర్ల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్ పై ఈనెల 17న గురువారం నేరేడుచర్లలో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తాసీల్దార్ సురిగి సైదులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే అవగాహన సదస్సు కుజిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ముఖ్య అతిధిగా హాజరై భూ భారతి పోర్టల్ పై అవగాహన కల్పించనున్నట్లు రైతులు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## నేడు గరిడేపల్లి లో భూభారతి అవగాహన సదస్సు

*గరిడేపల్లి,ఏప్రిల్ 16, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన గరిడేపల్లిలోని పైడిమర్రి రంగనాథ్ ఫంక్షన్ హాల్ లో గురువారం భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత బుధవారం విలేకరులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి పథకం పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలి



తుర్కపల్లి ,ఏప్రిల్ 16 ప్రభాత వార్త

ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి జీతాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే వేతనాలను విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా కోశాధికారి జేరిపోతుల ఉపేందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న మిగతా ఉద్యోగుల మాదిరిగా ఫీల్డ్ అసిస్టెంట్ లో కూడా ఎఫ్ టి ఇవ్వాలని, 4779 జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ఇంద్రయ్య, మల్లేష్ సుజాత, కళ్యాణి, రవి, హుస్సేన్ రాజు, జయలక్ష్మి శ్రీ, భవాని, మాధవి పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు



ఆలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు పాల్గొని సీనియర్లకు ఘనంగా వీడ్కోలు పలికారుఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, కృషి, నిరంతర అభ్యాసం అవసరమని పేర్కొన్నారు.కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి. రవీంద్ర, విద్యార్థులు చదువును ఇక్కడితో ఆపకూడదని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, డబ్బుకు ప్రాముఖ్యత కాకుండా లక్ష్యాన్ని సాధించడంపైన విలువైన సూచనలు అందించారు.స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సిఎచ్. జానయ్య, పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడానికి అవసరమైన మెలకువలపై దృష్టి పెట్టాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జువాలజీ వినోద్ కుమార్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి విద్యార్థులు సహకరించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ముత్యాలు, ఉన్నత లక్ష్యసాధన కోసం కృషి చేయాలని తెలిపారు. కామర్స్ లెక్చరర్ ఎం. విద్యాసాగర్, ఉద్యోగావకాశాలపై అవగాహన పెంచుకోవాలని వివరించారు. కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ ఎం. బాలరాజు కళాశాల అభివృద్ధికి భవిష్యత్తులో విద్యార్థులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సి. సౌజన్య, డాక్టర్ జ్యోతి, శ్రీమతి నాగమణి, జేకేసీ మెంటార్ కర్ణాకర్, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ భాస్కర్, పాల్గొన్నారు.



## సన్న బియ్యంతో సహా పంక్తి భోజనం

గరిడేపల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :

కీతవారిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం దళితవాడలో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నకరకంటి రోషమ్మ ఇంట్లో వారితో సహపంక్తి భోజనాన్ని చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్లు మూలగుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజీ, మాజీ ఎంపిటిసిలు బాల్తూరి సందీప్,,

## వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం గోపాలపురం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎండి శంషాద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రలు వీరు, బాలేష్, రైతులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యూత్ అసోసియేషన్ కమిటీ



రాజాపేట, ఏప్రిల్ 16 ప్రభావతవా ర్త

చల్లూరు గ్రామంలో బుధవారం ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో ఎస్సీ మాదిగ కులపెద్దలు, యువకులు అందరు కలిసి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బడే రాజు, ఉపాధ్యక్షులుగా గ్యార నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర స్వామి, సహాయ కార్యదర్శి గా బడే మధు, కోశాధికారిగా బొడ్డు కుమార్, ప్రచార కార్యదర్శిగా కోట పవన్, కన్వీనర్‌గా ఎర్ర శ్రీకాంత్ లను గౌరవ అధ్యక్షులు బడే ఎల్ల య్య, బడే నర్సింగరావు, కోట ఎల్లయ్య, కోట మల్లేశంలను ఎన్నుకున్నారు. ఎంపికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రజితోత్సవ సభను విజయవంతం చేయాలి



తుర్కపల్లి ,ఏప్రిల్ 16 ప్రభాత వార్త

ఈనెల 27న వరంగల్లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ డి సి సి బి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు .బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ లో నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి ,మాజీ ఎంపీపీలు బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, గజం ఉప్పలయ్య ,నాయకులు సాగర్ల పరమేష్ యాదవ్, భూక్య రవీందర్ నాయక్, పోగుల ఆంజనేయులు, పలుగుల నవీన్ కుమార్, కొండ్ర ముత్యాలు, నల్ల శ్రీకాంత్, గిద్దె కరుణాకర్, మహిళా విభాగము మండల అధ్యక్షురాలు గొనే శోభ, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన మాజి చైర్మన్

ఆలేరు ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఆలేరు మున్సిపాలిటీ 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన మున్సిపల్ బిల్ కలెక్టర్ దొంతుల ఎల్లయ్య కుమారుడు దొంతుల కళ్యాణ్,స్వాతి పట్టణం లో లక్ష్మీ గార్డెన్ లో జరిగిన వివాహం కు ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుండె సంపత్, పూజారి కుళ్ల సిద్దులు, మాజీ కౌన్సిలర్ రాయపురం నర్సింహులు,వట్టిపల్లి లక్ష్మణ్, కుళ్ళ జహంగీర్, జెట్టా బాలనర్సయ్య,వస్పరి అయిలయ్య,బాలస్వామి, కోరుటూరి ఉపేందర్,సమ్మెశ్వర్, రాయపురం సుధాకర్, పాల్గొన్నారు.




## రాజపేటకు అక్రమంగా ఇసుక తరలింపు

రాజాపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం రెవెన్యూ పరిధిలోని గంధమల్ల వాగు నుండి రాజపేట మండలానికి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం వారు మీడియాకు తమ గోడును వివరించుకున్నారు. ఖిఖిఅక్రమఖిఖి ఖిఖిఊసిక దందాఖిఖి మూడు పువ్వులు, ఆరుకాయలుగా నడుస్తున్నదని, ఈ వ్యాపారముతో రైతుల నోట్ల మన్ను పడుతున్నదని (పంటలు ఎండిపోయి) ఖిఖివాల్టాచట్టాన్నిఖిఖి ఉల్లంగిస్తూ రెవెన్యూ గ్రామ కార్యదర్శి, మండల స్థాయిలో ఇతర, అధికారుల కనుసన్నల్లోనే నడుస్తోందని విమర్శించారు. ఈ దందా గత రెండు నెలలుగా జరుగుతుండగా ఖిఖిగంధమల్లవాగుఖిఖి పూర్తిగా నీరు పారినా ప్రయోజనము లేకపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలని కోరారు.

## టీవీ బహుకరించిన మాజీ హెచ్ఎం



రాజాపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పుష్కర కాలానికి పైగా రాజపేటలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా ఆదర్శమైన విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన తరవాత పదవి విరమణ పొందిన కొంజేటి కరుణ కుమారి పాఠశాలపై, రాజపేట గ్రామంపై ఉన్న అభిమానంతో విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ సుమారు 20 వేల రూపాయల విలువచేసే స్మార్ట్ టీవీ ని పాఠశాలకు బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ , రాజపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల భాస్కర్, ఉపాధ్యాయ బృందం శ్రీమతి, రామలింగ చారి, పేరెంట్స్, గ్రామ పెద్దలు కరుణ కుమారి దాతృత్వానికి కృతజ్ఞతలు తెలిపి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాముకుంట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి శ్రీ, సి ఆర్ పి అశోక్ , ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగార్జున, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గురు స్వామికి నంది పురస్కారం

తుర్కపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



తుర్కపల్లి కి చెందిన పెండెం శ్రీనివాస్ గురు స్వామి 2025 ఉగాది నంది పురస్కారాన్ని అందుకున్నారు. సోమ వారం ఉజ్వల సంస్థ ఎస్ ఎస్ ఎస్ డివోషనల్ గ్రూప్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఆధ్యాత్మికవేత్తలు, ప్రముఖులకు, వివిధ రంగాల్లో సేవలకు గాను పెండెం శ్రీనివాస్ గురు స్వామికి గోసేవ, ఆధ్యాత్మిక సేవకు గాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారాన్ని ప్రముఖ జ్యోతిష్య సంఖ్యాశాస్త్ర నిపుణులు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ, కేరళ జోతిష్యపండితులు శివనరసింహన్ తాంత్రి లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉజ్వల సంస్థ అధ్యక్షురాలు లక్ష్మి శ్రీ,సంస్థ ప్రతినిధి సతీష్ యాదవ్, ,మహాశాస్త్రసేవాసంస్థ చైర్మన్ సూదగాని రాజుగురు స్వామి పాల్గొన్నారు. తుర్కపల్లి మండల వాసికి ఉగాది నంది పురస్కారం రావడంతో పలువురు అభినందనలు తెలియజేశారు

# బ్లాక్ స్పాట్స్ గుర్తించేందుకు పరిశీలన చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

జిల్లాలోని రోడ్లపై బ్లాక్ స్పాట్లను గుర్తించేందుకు రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులు సమన్వయం చేసుకుంటూ సంయుక్తంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రోడ్ల భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65 పై 22 బ్లాక్ స్పాట్ లను గుర్తించటం జరిగిందని అక్కడ బ్లింకంగ్ లైట్స్, స్ట్రాంగ్ స్ట్రిప్స్, సూచన బోర్డులు, బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు లాంటి భద్రత ఏర్పాట్లు చేసి వాహనాల వేగం తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలని అధికారులకి సూచించారు.గతంలో ఎన్ హెచ్ 365 నందు పోలిమల్ల, ఎర్రపాడు క్రాస్ రోడ్డులో రెండు బ్లాక్ స్పాట్ లను, అలాగే ఎన్ హెచ్ 167 నేరేడుచర్ల నుండి కోదాడ వరకు 8 బ్లాజ్ స్పాట్ లను గుర్తించి తగు భద్రత చర్యలు తీసుకోవాలని కోరగా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకొనందున సంబంధిత ఎఈఈ లపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ 15 రోజులలో భద్రత ఏర్పట్లు చేయాలని హెచ్చరించారు.అలాగే ఎన్ హెచ్ 365 ఎ కోదాడ ఖమ్మం ఎఈఈ, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులు సమావేశం హాజరు కానందున అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి శాఖ పరమైన చర్యలకి సంబంధిత అధికారులకి నోటీసులు పంపాలని సూచించారు. అధికారుల నిరక్ష్యం వల్ల అమాయకుల ప్రాణాలు పోతున్నాయని మరో సారి ఇలాగే విధుల పట్ల నిరక్ష్యం వహించి ఆక్సిడెంట్ లో సామాన్యుల ప్రాణాలు పోతే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వారం రోజులలో వివిధ శాఖ ల అధికారులుసమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయి లో జిల్లా లోని అన్ని మెయిన్ రోడ్లపై పరిశీలించి బ్లాక్ స్పాట్ లను గుర్తించి నివేదిక ఇచ్చి 15 రోజులలో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఖమ్మం సూర్యాపేట రహదారిపై చివ్వేంల మండలం అక్కలదేవిగూడెం వద్ద తహసీల్దార్, ఎస్ ఐ, పంచాయతీ



కార్యదర్శి, ఆర్ అండ్ బి డి ఈ ప్రజలలో అవగాహన కల్పించి ప్రజలు జాతీయ రహదారిపై ప్రవేశించకుండా చూడాలని తెలిపారు. జాతీయ రహదారులపై లారీలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయకుండా నిర్దేచించిన ప్రదేశం లో మాత్రమే చేసేలా రహదారులపై పెట్రోలింగ్ చేయాలని పేర్కొన్నారు.సూర్యాపేట కోదాడ హుజూర్ నగర్ పట్టణాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేససేలా చూడాలని తెలిపారు.మున్సిపాల్టీ లలో అధికంగా వాహనాలు తిరిగే చోట, ట్రాఫిక్ సమస్య ఉన్న చోట పార్కింగ్ ప్లేస్ గుర్తించాలని అధికారులకి సూచించారు.ఎస్పి నరసింహ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో 500 మీటర్ల దూరంలో 5 ఆక్సిడెంట్ లు జరిగితే దానిన్ని బ్లాక్ స్పాట్ గా గుర్తించటం జరుగుతుందని జాతీయ రహదారుల అధికారులు బ్లాక్ స్పాట్ లలో తగిన భద్రత ఏర్పాట్లు చేయకపోవటం వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఆర్ టి సి వాహనాలు ప్రయాణికులను దింపేటప్పుడు ఎడమ చేతి వైపు ఇండికేటర్ సిగ్నల్ వేసి రోడ్డు దింపాలని,స్కూల్ కాలేజీ బస్సులు ప్రజలకి ఇబ్బంది కల్గించకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ వేణుమాధవరావు,డి టి ఓ సురేష్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ సీతారామయ్య, అబ్కారి సూపరిటీడెంట్ లక్ష్మనాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,డి ఈ ఓ అశోక్, డి ఐ ఈ ఓ బాను నాయక్, ఆర్ అండ్ బి డి ఈ లు, జాతీయ రహదారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

యువత కి చాలా భవిష్యత్ ఉందని మత్తు ముందుకు బానిస అవ్వొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు నార్కోటిక్ కో ఆర్డినేషన్ సెంటర్ (యన్ సి ఓ ఆర్ డి ఎన్ కార్డు )పై జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను విద్యాసంస్థలు ఎక్కువ ఉన్న సూర్యాపేట,కోదాడ లో యువత కి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమానం ఉన్న ప్రదేశాలలో సి సి కెమెరా లు, లైట్స్, పెట్రోలింగ్ జరపాలని తెలిపారు. డ్రగ్స్ నుండి బయట పడేందుకు డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కి ప్రతిపాదనలు పంపటం జరిగిందని తెలిపారు. ఇండస్ట్రీయల్ ఉన్న ప్రదేశాలలో వేరే రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల ఉన్న చోట కమ్యూనిటీ మీటింగ్ లు నిర్వహించాలని అధికారులకి సూచించారు.విద్యా శాఖ, పోలీస్ శాఖ వారు యువత డ్రగ్స్ నుండి దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు అమలు చేయాలని అలాగే జిల్లా యువత చేడు వ్యసనాలకి, డ్రగ్స్ కి బానిస అవ్వకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ 2024 లో 139 మందిని, 2025 లో 23 మందిని గంజాయి తరలిస్తుండగా అరెస్ట్



చేయటం జరిగిందని గంజాయి మహమ్మారీ నేడు గ్రామాలకి విస్తరించి యువత చేడుపోతున్నారని, చివరికి చిన్న పిల్లలకి చాక్లెట్ రూపంలో మత్తు పదార్థలు అలవాటు చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ప్రహరీ క్లబ్స్, ఆంటీ డ్రగ్స్ కమిటీ లు డ్రగ్స్ నుండి జిల్లాకి విముక్తి కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.ప్రతి బుధవారం అధికారులు డ్రగ్ ని నిర్ములన కి సంబందించిన పోస్ట్ లను వాట్సాప్ స్టేటస్, డిపి లుగా పెట్టుకోవాలని తెలిపారు.తదుపరి తెలంగాణ ఆంటీ నార్కోటిక్ బ్యూరో వారిచే రూపొందిన పోస్టర్ ని కలెక్టర్ విడుదల చేశారు.ఈ సమావేశం లో ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ డి ఎస్ పి బిక్షపతి రావు, డి టి ఓ సురేష్ కుమార్,డి ఈ ఓ అశోక్, డి ఐ ఈ ఓ భాను నాయక్,డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ సురేందర్,సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన మామిడి తోట పరిశీలన

*నూతనకల్... ఏప్రిల్ 16 ప్రభాతవార్త...*

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామానికి చెందిన కొలిచేల్మా సోమలింగయ్య. శ్రీనివాస్ ఉపేందర్ లకు చెందిన తోట కాలిపోవడంతో బుధవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డిలు పరిశీలించారు. పక్కన రైతు పత్తి కట్టే కు నిప్పు పెట్టడంతో మామిడి తోట తో పాటు టేకు చెట్లు కూడా పూర్తిగా కాలిపోయాయని నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరారు పరిశీలించిన వారిలో యూత్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ గాజుల వెంకటయ్య గుగులోత్ కృష్ణా నాయక్ తోణుకు నూరి సైదులు గౌడ్ లింగాల రామచంద్రయ్య గుండ సోమయ్య లింగాల వెంకన్న కొమ్మనబోయిన యాదగిరి తదితరులు ఉన్నారు



## ధాన్యం కొనుగోలనప్రారంభించాలి

*.నూతనకల్... ఏప్రిల్ 16 ప్రభాతవార్త..*

. ధాన్యం కొనుగోలు ను వెంటనే ప్రారంభించాలని డి ఆర్ డి ఓ అప్పారావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణాకర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త



## పోషకాహారంతోనే ఆరోగ్యం

*మద్దిరాల/ ఏప్రిల్ 16: ప్రభాతవార్త*



: పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మొదటి అంగన్వాడి సెంటర్లో బుధవారం నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషకార లోపం వల్ల పిల్లల్లో అనేక రుగ్మతలకు గురవుతున్నారని తెలిపారు. అంగన్వాడి సెంటర్ లో పౌష్టికాహారం అందిస్తారని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ అమీన్ సింగ్, సిడిపిఓ శ్రీజ, మండల వైద్యాధికారిణి అమూల్య, పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

*మద్దిరాల/ ఏప్రిల్ 16: ప్రభాత వార్త:*



ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని డిఆర్డిఏ పిడి జెడ్పి సివో అప్పారావు అన్నారు బుధవారం మండల పరిధిలోని పోలుమల్ల మండలంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలించి మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి ఇబ్బందులు లేకుండా తేమ శాతం రాగానే ధాన్యంలో కాంటాలు వేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైతుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులకు సూచించారు అనంతరం మండల పరిధిలో గుమ్మడవెల్లి గ్రామంలో కోడి పిల్లల షెడ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి ఏపిఎం మైసయ్య ఏపీవో వెంకన్న ఈసీ చారి సీసీ రమేష్ రైతులు తదితరులు ఉన్నారు

## సూర్యాపేటలో పోలీస్ ప్రజా భరోసా

*ప్రభాతవార్త, నడిగూడెం,( సూర్యాపేట)*



సూర్యాపేట పట్టణ కేంద్రం తాళ్లగడ్డ లో పట్టణ పోలీసుల అధ్వర్యంలో ఎస్పి ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమ నిర్వహించడం జరిగినది. ఏ ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడినారు. పౌరులు చట్టాల పై అవగాహన కలిగి చట్టానికి లోబడి నడుచుకోవాలి అన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, నేరాలకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అన్నారు. , చట్టాన్ని వినయోగించుకోవాలి తెలియ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో టౌన్ సి ఐ వీర రాఘువులు, ఎస్ ఐ ఏడుకొండలు, పోలీస్ సిబ్బంది, మరియు స్థానిక నాయకులు కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రైతులు పండించిన వరి పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యలు అన్నారు. మండలంలోని ఎస్.లింగోటం, నేలపట్ల, మందోళ్లగూడెం, పెద్దకొండూరు, మసీదుగూడెం, నక్కలగూడెం, మల్కాపురం, అల్లాపురం, ఎనగంటితండా గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిగలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంఎఓ ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి, పబ్బతి వెంటకయ్య, ఎఎంసి డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, చప్పిడి సంజీవరెడ్డి, ఢిల్లీ చంద్రకళ, బోయ పాండు, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మాజీ ఎంపిటిసి బూర్గు కృష్ణారెడ్డి, చ్నెనగోని వెంకటేశం, గిర్కాటి నిరంజన్, ముప్పిడి శ్రీను, వెల్గ రాజశేఖర్‌రెడ్డి, సంజీవ, ప్రకాష్‌రెడ్డి, కోడెం రాములు, కొత్త పర్వతాలు, బాలరాజు, ఆంజనేయులు, ఆనంద్, యోగానందం, బీమిడి ప్రదీప్, బొమ్మిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాఘవరెడ్డి, బాతరాజు లింగస్వామి, యాదయ్య, ప్రతాప్‌రెడ్డి, యాదయ్య, రమేష్, సింగిల్‌విండో సిఈఓ రమేష్, ఎఈఓ శంకరయ్య తదితరులున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## త్వరలో నారాయణపురంలో సహకార బ్యాంకు ఏర్పాటు

## డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతడుతూ నారాయణపురం సింగిల్‌విండో జిల్లాలోనే అగ్రగామిగా ఉందని, త్వరలో మండల కేంద్రంలో డిసిసిబి బ్యాంకు బ్రాంచ్‌ను ఏఆర్పటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో నల్లగొండ జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర పొందాలన్నారు. రైతులకు త్వరలో దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సురేష్ నాయక్, తహశీల్దార్ శ్రీనివాస్‌ఔెడ్డి, డైరెక్టర్లు బొడ్డుపెల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, బానోతు కిషన్ నాయక్, పారిజాత, శంకర్, మాజీ ఎంపిపి బుజ్జి, మాజీ సర్పంచు దోనూరి జైపాల్‌రెడ్డి, ముదద్గుల నర్సింహా, మునగాల రమణారెడ్డి, భిక్షపతి నాయక్, శ్రీను నాయక్, ఏపూరి సతీష్‌కుమార్, ఉప్పల లింగస్వామి, అక్బర్ అలీ, జక్కిడి చంద్రారెడ్డి, రెడ్యా నాయక్, సిలివేరు శంకర్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన 15 మంది వ్యవసాయ కార్మికులు ఆత్మకూర్ (ఎస్) మండలం బొప్పారం గ్రామానికి మిరపకాయలు ఏరటానికి వెళుతూ కోట పహాడ్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తాబడ్డ ఘటనలో చనిపోయిన యాదమ్మ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్షి ్మ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో మరణించిన యాదమ్మ మృతదేహాన్ని, గాయాల పాలై చికిత్స పొందుతున్న వ్యవసాయ కూలీలను ఐద్వా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లు లక్షి ్మమాట్లాడుతూ సొంత గ్రామంలో పనులు లేకపోవడంతో వ్యవసాయ కార్మికులు పొట్ట పోషించుకునేందుకు సుదూర ప్రాంతాలకు ప్రతిరోజు ఆటోలలో ప్రయాణించటం మూలంగా రోడ్డు ప్రమాదం జరిగి వ్యవసాయ కార్మిక మహిళలు చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఏదో ఒక జిల్లాలో ఈ ఘటనలు జరుగుతుందని అన్నారు. ఉదయం నాలుగు గంటలకు నిద్రలేచి ఆరు గంటలకే రైతుల భూముల్లో కూలి పని చేసుకొని రాత్రి వచ్చేవరకు ఏడు అవుతుందన్నారు. రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు రోడ్డు ప్రమాదాల మూలంగా చనిపోతున్నారని ఈ మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు. ప్రభుత్వం కూలీలకు సొంత గ్రామాలలో ఉపాధి కల్పిస్తే ఇలాంటి ప్రమాదాలు జరిగేవి కాదన్నారు . వలసల నివారణ కోసం వచ్చిన ఉపాధి హామీని సక్రమంగా అమలు చేయకపోవడం, పని అడిగిన వారికి పని ఇవ్వకపోవడం చేసిన పనికి కూలి గిట్టుబాటు కాకపోవటం మూలంగా కూలీల సుదూర ప్రాంతాలకు కూలి పనుల కోసం వెళ్లడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన నిరుపేద వ్యవసాయ కార్మిక మహిళలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారని అన్నారు. యాదమ్మ అనే కూలి మరణించగా. మరొక మహిళ పరిస్థితి విషమంగా ఉందన్నారు. మిగతా మహిళలకు తలకు, కాళ్లకు దెబ్బలు తీవ్రంగా తగిలాయన్నారు. దెబ్బలు తీవ్రంగా కలిగిన మహిళలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలీలందరికీ మెరుగైన వైద్యం అందించి ప్రమాదం నుండి వారిని రక్షి ంచాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో వ్యవసాయ పనులకు వెళుతున్న ఆటోలు రోడ్డు ప్రమాదాలకు గురై మహిళ వ్యవసాయ కార్మికులు చనిపోతున్నప్పటికీ వాటిని నివారించడంలో ప్రభుత్వం దృష్టి సారించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు. ఆటో ప్రమాదం వల్ల చనిపోయిన వ్యవసాయ కూలీలను పరిశీలిస్తే అందరూ నిరుపేద వ్యవసాయ కార్మికులేనని అన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల చనిపోతున్న వారికి ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని డొక్కాడే వ్యవసాయ కార్మికుల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని కోరారు. మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించి, తీవ్రంగా గాయపడిన వ్యవసాయ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో ప్రమాదం వల్ల చనిపోయిన వారికి, తీవ్ర గాయాల చికిత్స పొందుతున్న వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించి కూలీలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆశలత, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



గత సాదారణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ హామీలను విస్మరించి పేద ప్రజలను మోసగించిందని పలువురు బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక 9వ వార్డు, 10వ వార్డుల్లో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారుల నుంచి బిజెపి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ అర్హుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను తహశీల్దార్, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్‌లకు విన్నవించడం జరుగుతుందన్నారు. బిజెపి మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, ముత్యాల భూపాల్‌రెడ్డి, తడక సురేఖ, గోశిక నీరజ, బడుగు కృష్ణ, గోశిక ధనుంజయ్య, గోశిక బావనారుషి, పందుల స్వామి, గోశిక నరహరి, గంజి నాగరాజు తదితరులున్నారు.

# బహిరంగ సభ విజయవతం కోసం బిఆర్‌ఎస్‌వై ఆధ్వర్యంలో పాదయాత్ర



చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

వరంగల్‌లో బిఆర్‌ఎస్ సిల్వర్‌జూబ్లీ భారీ బహిరంగ సభ విజయవంతమే లక్ష్యంగా బిఆర్‌ఎస్‌వై నాయకులు చేపట్టిన పాదయాత్రకు బుధవారం బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ సంఘీభావం తెలిపారు. పాదయాత్ర ద్వారా యువశక్తి సందేశం, రాష్ట్రం కోసం నాయకత్వం కోసం, ప్రజల భవిష్యత్తు కోసం యువత చూపుతున్న అంకిత భావం అభినందనీయమన్నారు. కేసిఆర్ నాయకత్వంలో చేపట్టిన తెలంగాణ ఉద్యమం దేశానికే ఆదర్శంగా నిల్చిందని, సిల్వర్ జూబ్లీ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త పర్వతాలు తదితరులున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత

చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ క్రాస్ రోడ్డులో నమ్మదగిన సమాచారం మేరకు వాహణాలను తనిఖీ చేయగా బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గోవుల వాహనాన్ని బుధవారం పోటీసులు పట్టివేశారు. పట్టుబడిన వాహనంలో నాలుగు ఆవులు, 7 ఎద్దులు మొత్తం 11 పశువులను పట్టుకున్నట్లు పెట్రోలింగ్ వాహన పోలీసులు తెలిపారు. ఈ మేరకు వాహన డ్రైవర్ శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని విచారించగా ఏలూరి సంతలో పశువులను కొనుగోలు చేసి హైద్రాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

ఈ నెల 22న పి ఎస్ గార్డెన్లో బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం జరగనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సన్నాహక సమావేశానికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్, యాస రంగారెడ్డి, జిల్లా నాయకులు యాస. ఇంద్రారెడ్డి,



కోరే బిక్షపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం.దశరథ గౌడ్, మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు యం.డీ. అజీముద్దీన్ బిఆర్ఎస్ మండల నాయకులు ఎలిమినేటి ఎలేందర్, వెంకట్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో రాములు నాయక్ బుధవారం సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జె.పద్మావతి, సూపరిండెంట్ ఎ.లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరేసుకుని పరిశ్రమ ఉద్యోగి ఆత్మహత్య

*చౌటుప్పల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న పందేటి చల పతిరావు(38) ఆర్థిక ఇ బ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది బుధవారం ఇంట్లో ఉరే సుకుని మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు. మృ తుని తండ్రి పందేటి వీరం రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం మండలం, బుడ్డవరం గ్రామానికి చెందిన మృతుడు గత 20 సంవత్సరాల క్రితం చౌటుప్పల్‌కు వలస వచ్చి లింగోజిగూడెంలోని దివీస్ పరిశ్రమలో హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య, పిల్లలతో కలిసి ఆయన గణేష్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. తన కుమారుడి మృతికి గల కారణాలు తెలియవని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్పెక్టర్ మన్మదకుమార్ తెలిపారు.



## తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

*తిరుమలగిరి ఏప్రిల్ 15 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలం లోని తహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని తాసిల్దార్ బి హరిప్రసాద్ బుధవారం నాడు ప్రారంభించారు. ఎండాకాలం ప్రజలకు దాహం తీర్చడం కొరకు తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఆఫీసుకు వచ్చే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకను సీల్ చేసిన అధికారులు

*తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభావతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పరే కండ వద్ద అక్రమంగా ఇసుక డంప్ చేసిన విషయం తెలుసుకొని తిరుమలగిరి తాసిల్దార్ ఆదేశాల మేరకు నాలుగు ట్రిప్పుల ఇసుకను డంపును మండల గిర్ధవర్ సీడ్ చేయడం జరిగిందని వారు తెలిపారు వారి వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జై భీమ్ జై సావిదాన్ అభియాన్ తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా యాదగిరి

*తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభాతవార్త.*



జై భీమ్,జై సంవిధాన్, అభియాన్,తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా తాటిపాముల గ్రావ ానికి చెందిన ఎర్ర యదగిరి ఏక్ర గీవంగా. ఎన్నుకోవడం జరిగింది, ఈ ఎన్నికకు సహకరించిన తుంగతుర్తి నియోజకవర్గ శాసనస భ్యులు మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న మండలం అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ ప్రత్యేక ధన్యవాదములు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిలాల్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రెస్ కన్వీనర్ కందుకూరి లక్ష్మయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శీను వివిధ గ్రామశాఖ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.. తిరుమలగిరి మండల కోఆర్డినేటర్ గా నాపైన పెట్టిన బాధ్యతను ప్రజలలోకి తీసుకెల్లి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్, కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

*తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభావతవార్త.*

తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేలు నేడుతిరుమలగిరి మండలానికి రానున్నారు అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి నియోజవర్గ ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీవోల ఇందిరమ్మ ఇళ్ళ ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం భూభారతిపై తాసిల్దార్ తో సమీక్ష నిర్వహిస్తారు.

## బీసీ హాస్టల్ ని తనిఖీ చేసిన తహసిల్దార్

*తిరుమలగిరి ఏప్రిల్ 16 ప్రభావత వార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో స్థానిక తా సిల్దార్ హరిప్రసాద్ బుధవారం సాయంత్రం బీసీ హాస్టల్ ని తనకి చేశారు అనంతరం ఆయన పిల్లలతో కలిసి భోజనం చేశారు. పిల్లలపై శ్రద్ధ చూపకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని మెనూ ప్రకారం భోజనం ఏర్పాట్లు చేయాలన్నారు ఏదైనా ఇబ్బంది ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు ఆయన వెంట నాయక్ తాసిల్దార్ జానీ మహమ్మద్ ఆర్ ఐ సుజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 100హాజరుతో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దేశంలోనే టాప్

*భువనగిరి ,ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



:నిత్య విద్యార్థిగా పార్లమెంట్ సమావేశాల్లో 100శాతం హాజరుతో పాల్గొని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై వాణి వినిపించారు . పార్లమెంట్ సభ్యులు గా చామల కిరణ్ కుమార్ రెడ్డి మొట్టమొదటిసారిగా పార్లమెంటుకు ఎంపికైన నాటినుండి పార్లమెంట్ సమావేశాల్లో తనదైన మార్కును చూపిస్తూ ప్రజా సమస్యలపై గలమెత్తి అధికార పక్షానికి చుక్కలు చూపించిన సంఘటన సైతం లేకపోలేదు.పార్లమెంట్ కు ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు పార్లమెంట్ అన్ని సమావేశాలకు 100 శాతం హాజరుతో మొదటి స్థానంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి నిలవడంతో పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ శ్రేణుల్లో వర్షాతికేతనాలు వ్యక్తం అవుతున్నాయి . అలాగే 90 శాతం హాజరుతో రెండవ స్థానంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , భువనగిరి ఎంపీ చామల పార్లమెంట్ లో 79 ప్రశ్నలు సంధించి రెండవ స్థానంలో ఉండగా, మొదటి స్థానంలో 80 ప్రశ్నలతో ఈటల రాజేందర్ నిలిచారు రాష్ట్రానికి రావలసిన నిధుల గురించి అధికార పార్టీని నిలదీస్తూ 79 ప్రశ్నలు సంధించారు.భువనగిరి , ఆలేరు, జనగాం నుంచి సికింద్రాబాద్ వరకు అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు , ప్రయాణికుల కోసం కొన్ని స్టేషన్లో ట్రైన్లు ఆగడం లేదని, వాటిని ఆపాలని, అలాగే రైల్వే అండర్ పాస్ లు హైదరాబాద్ నుంచి రాయిగిరి (యాదగిరిగుట్ట) వరకు ఎంఎంటిఎస్, పోచంపల్లి లోని చేనేత కార్మికుల ఇక్కత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ లో గళం విప్పి ప్రశ్నల వర్షం కురిపించారు .

## ఆది యాదగిరి మృతి సిపిఐ కి తీరని లోటు

### మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి

*గుండాల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*

: మండలంలోనిఅనంతారం గ్రామంలో చనిపోయిన ఆది యాదగిరి మృతి సిపిఐ పార్టీకి తీరం లోటని జనగామ మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు లు అన్నారు. బుధవారం వారు యాదగిరి కుటుంబ సభ్యులను అనంతారం గ్రామంలో పరామ ర్శిం చిఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిలు తెలంగాణ సాయుధ పోరాటంలో క్రియాశీల పాత్ర పోషిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పోరాట ఉద్యమంలో యాదగిరి చురుకైన పాత్ర పోషించారన్నారు . ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చెక్క వెంకటేశం ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే .హరిచంద్ర, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల కార్యవర్గ సభ్యులు జి. మోహన్ రెడ్డి, ఉప్పుల కొమురయ్య, చంద్రయ్య ,శాఖ కార్యదర్శి స్వామి , జోలం కొమురయ్య, జి రామచంద్రు, పడకండి సత్యనారాయణ చారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వర్రె వెంకటేశ్వర్లు కలిసిన పిసిసి నాయకులు చేడే మహేందర్

*మోత్కూర్ ఏప్రిల్ 16 ప్రభావతవార్త*

తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యునిగా వర్రెవెంకటేశ్వర్లు నియమితులైన సందర్భంగా బుధవారం పిసిసి రాష్ట్ర నాయకులు చెడే మహేందర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడే అంబేద్కర్ ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు వర్రె వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ అథారిటీ సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షనీయమని తన పదవిని సమర్థవంతంగా నిర్వహించి వన్నె తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, నవీను తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి

**భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

*భువనగిరి ,ఏప్రిల్ 16 ప్రభాతవార్త :*





సంక్షేమ అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశం కొనసాగింది ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి లు పాల్గొన్నారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షి ంచారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షి ంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల అభివృద్ధి పనుల్లోవేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు , వాటి ఇంప్లిమెంటేషన్ , వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారని, అవి ప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుందని,కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటదని, ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉందని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ప్రభుత్వ హయంలోనే రైతులకు మేలు

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాత వార్త:*



రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని,కాంగ్రేస్ ప్రభుత్వ హయంలోనే రైతులకు మేలు జరిగిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రైతుల సౌకర్యార్థం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి లో ఐకెపి, చిన్న రావుల పల్లి లో పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని, రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళారులను నమ్మకుండా పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 బోనస్ రైతులను ఆదుకుంటుందని తెలిపారు. బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లలో సన్న బియ్యంతో అన్నం పెడుతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో వరి పంట ఎక్కువగా దిగుబడి అవుతుందని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు చేయడానికి రెండు నెలలు సమయం పట్టిదని కెసిఆర్ వలివేస్తే ఉరి అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. మన రైతులు పండించిన మన వడ్లను మళ్లీ బియ్యం గా నిరుపేద కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు అన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. సన్న బియ్యంతో వండిన అన్నం తిన్న పేద కుటుంబాల కళ్ళల్లో సంతోషం చూశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కూడా త్వరలోనే ప్రారంభించి, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే విధంగా కట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారీలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యమతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురగంటి సత్తిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవి సింగ్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ వెంకటరెడ్డి, మండల వ్యవసాయ అధికారి పద్మ ,స్పెషల్ ఆఫీసర్ ఉష, ఏపిఎం శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ ఇందిర, శ్రీవాణి, పిఎసిఎస్ సి ఈ ఒ. శివ శంకర్, సీసీ మల్లేష్, నాయకులు కొలను నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, దండెం ప్రభాకర్, గోరుకంటి బాలచందర్, బక్కన్న దేవదాస్, బెజ్జం శ్రీనివాస్, కవాడపు శివారెడ్డి, ఆర్. నివాస్ రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, సోమ ముత్యాలు, మన్నే బాలరాజు తూపల్లి లింగారెడ్డి, రమేష్, కొమిరే శ్రీకాంత్రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గృహాలకు ఇసుక ఉచితం

## అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*ప్రభాత వార్త, నడిగూడెం, (సూర్యాపేట*



)ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్లుకి ఇసుక ఉచితంగా ఇస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇసుక విధానంపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పోలీస్ వారు అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు గుర్తిస్తే సంబంధిత తహసీల్దార్ కి అప్పగించాలని సూచించారు. సీజ్ చేసిన వాహనాలు కలెక్టర్ అనుమతి లేనిదే తహసీల్దార్ లు విడుదల చేయరాదని ఆదేశించారు.తహసీల్దార్ లు జారీ చేసిన వె బిల్లులో సమయం, వాహనం నెంబర్, ఫోన్ నెంబర్, ఎక్కడ నుండి ఎక్కడికి ఇసుక తరలిస్తున్నారో అన్ని వివరాలు నమోదు చేసిన తర్వాతనే అనుమతి ఇవ్వాలని తెలిపారు. ప్రతి తహసీల్దార్, ఆర్ డి ఓ కార్యాలయం లో ఒక అధికారిని నియమించి ప్రతి వారం ఎన్ని అనుమతులు ఇచ్చారో సి సెక్షన్ కి నివేదిక సమర్పించాలని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకి, నీటి పారుదల శాఖ కి మాత్రమే ఇసుక ఉచితంగా ఇస్తామని తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇతర జిల్లాలకి ఇసుక తరలిస్తే వారి వాహనాలను బ్లాక్ చేయాలని తహసీల్దార్ లకి సూచించారు.ఇసుక లభ్యం అవుతున్న మండలంలో తహసీల్దార్ లు, ఎస్ ఐ లు నిఘా పెంచి అక్రమ రవాణా నిర్మూలించాలని, ఇసుక తరలించకుండా ఆ ప్రదేశం లో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.మొదటి సారి అక్రమ రవాణా లో వాహనం పట్టుపడితే కలెక్టర్ అనుమతితో 5000 జరిమాన, 1 లక్ష బైండొవర్ విధించి వదిలి పెట్టాలని, రెండవసారి పట్టుపడితే వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.మన ఇసుక వాహనం గుర్తించేందుకు ప్రత్యేకమైన రేడియం స్టికర్ రూపొధించి అతికించాలని అన్నారు.సాండ్ టాక్స్ గ్రూప్ లో ఏమైనా అనుమతులు ఇచ్చిన, అక్రమ వాహనాలు పట్టుపడిన తెలియపర్చాలని సూచించారు.వరదల వల్ల పట్టా భూములలో ఇసుక మేట పెట్టిన ఆర్ డి ఓ అనుమతితో మాత్రమే ఇసుక తరలించుకోవాలని సూచించారు.తదుపరి జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ అక్రమ రవాణలో ఏమైనా వాహనాలు పట్టుపడితే గతంలో ఏమైనా కేసు లు ఉన్నాయా లెవా పరిశీలించి వారి వివరాలని తహసీల్దార్ కి అప్పగించాలని ఎస్ ఐ లకి సూచించారు. జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ నుండి మాత్రమే ఇరిగేషన్ శాఖ కి అనుమతి ఉందని మిగిలిన ఎక్కడ లారీలకి ఇసుక తరలించేందుకు అనుమతి లేదని, జిల్లా సరిహద్దులలో తహసీల్దార్ లతో కలిసి పోలీస్ శాఖ అధికారులు ఇసుక అక్రమ రవాణాని అడ్డుకోవాలని సూచించారు.సామాన్యుడికి ఇసుక అందుబాటులో ఉండేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.ఈ సమావేశం లో ఆర్ డి ఓ వేణుమాధవరావు, మైనింగ్ ఎం డి,జియాలజీఅధికారులు. టి జి యం ఐ డి సి అధికారులు, సి సెక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కెమిస్ట్ డ్రగిస్ట్ కమిటీ ఎన్నిక

*బీబీనగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*

మండలం కెమిస్ట్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఎన్నికలను బుధవారం జిల్లా అధ్యక్షులు సీరందాస్ ధనుంజయ, జిల్లా జనరల్ సెక్రటరీ భాస్కర్, జిల్లా సలహా దారు పండితారాధ్య ఆధ్వర్యంలో మండల కెమిస్ట్ డ్రగిస్ట్ అసోషియేషన్ ఎన్నుకున్నారు అనంతరం కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రెసిడెంట్ గా పడకంటి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వట్నాల విజయ్ సింహారావు, రామ్మూర్తి, జనరల్ సెక్రటరీ మంచాల కుమార్, జాయింట్ సెక్రటరీ పవన్, ఆంజనేయులు, శ్రీనివాస్, శ్రీధర్, కోశాధికారి పొద్దుటూరి రఘు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మణికాంత్, గౌరవ సలహా దారులు డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, తోట కృష్ణ, నర్సింహ్మా, ముబిన్, జాకీర్, వెంకట్ సాయి, నగేష్, వెంకటేష్, రియాజ్ పాల్గొన్నారు.



## ఎల్లమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 16*



హైదరాబాద్ లోని బల్కంపేట శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముషీరాబాద్ మాజి జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముషీరాబాద్ నారాయణగూడ యాదవుల సదర్ వ్యవస్థాపకులు ఎడ్ల హరి బాబు యాదవ్,నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న.వారి వెంట పట్టణ నాయకులు తెలుసూరి నర్సింహ, అంజయ్య యాదవ్ తదితరులుపాల్గోనారు

## వసంత్‌ను పరామర్శించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 16*

నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రజ్ఞాపురం వసంత్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.తాజా మాజి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆయనను ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్.కె సమద్,చల్ల సతీష్, ప్రజ్ఞాపురం విజయ్ సింహ,రుద్రోజు శేఖర్, బోయపల్లి భూషణ్,గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లెలు ప్రశాంతంగా ఉండేలా చూడాలి అదనపు ఎస్పి నాగేశ్వరరావు

*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రిల్ 16,ప్రభాతవార్త:*



ప్రతి పౌరునికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్టానికి లోబడి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూర్యాపేట అదనపు ఎస్పి నాగేశ్వరరావు అన్నారు.బుధవారం రాత్రి మండలం లోని లింగగిరి గ్రామములో పోలీసుల అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలీసు ప్రజాభరోసా కార్యక్రమానికి అదనపు ఎస్పి ఎం నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని శాంతియుతంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు.అందరూ కలిసిమెలిసి ఉండి ఒకరికొకరు గౌరవించుకోవాలని అన్నారు.పౌరులు చట్టాల పై అవగాహన కలిగి చట్టానికి లోబడి నడుచుకోవాలని వివరించారు.ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.నేరాలకు పాల్పడితే జైలుశిక్షలు తప్పవు అన్నారు.చట్టాన్ని ప్రతిఒక్కరూ వినయోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో సిఐ చరమందరాజు,ఎస్ఐ లు ముత్తయ్య,బాబు,పోలీస్ సిబ్బంది,స్థానిక నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం



*గట్టుప్పల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:* గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఐరన్,విటమిన్స్ కలిగి ఉన్న ఆహారం తీసుకోవాలని సిడిపివో లావణ్య అన్నారు.పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గట్టుప్పల్ మండల కేంద్రంలోని వెల్మకన్నె గ్రామంలో 1,2 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహారంపై అవగాన కల్పించారు.కార్యక్రమంలో సిడిపివో లావణ్య,ఏసిడిపివో వెంకటమ్మ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు రక్తహీనతను అధిగమించడానికి మిల్లేట్స్,ఆకు కూరలు,పండ్లు,గుడ్లు వంటి ఆహారాన్ని ప్రతిరోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు.గర్భిణీలు పోషకారహారం తీసుకోవడంవల్ల శిశువు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ మహేష్,ఏఎన్ఎం అరుణ,విబికెలు రిజ్వాన,స్వరాజ్యం,ఆశవర్కర్లు సునీత,సరస్వతి,అంగన్వాడీ టీచర్‌లు వనజ, సంతోష,ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,తల్లులు,కిశోర బాలికలు,తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నాంపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల సమైక్య ఆధ్వర్యంలో పెద్దాపురం గ్రామ శివారులో బుధవాంర ఐకెపి సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో దేవ్ సింగ్, ఎంపిడివో శర్మ,మండల సమైక్య అధ్యక్షురాలు,కమిటీ మెంబర్ ఇందిర మాట్లాడుతూ రైతులు కల్లాలవద్దనే వరి ధాన్యం ఎండబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారుతాలు,మట్టిపెల్లలు లేకుండా శుభ్రపరిచి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ,భవాని,ఏపిఎం వినోద్‌కుమార్,ఏవో శివ,ఎఈవో జగన్,సిసిలు మసన సత్యనారాయణ,శ్రీశైలం,నాగమ్మ,రైతులు దశరథ,వెంకటయ్య, సైదయ్య, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిని బలోపేతం చేయాలి: బడుగు లక్ష్మయ్య

*చండూరు,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేసేవిదంగా ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ నూతన సభ్యత్వ కార్డులను పంపిణీ చేసి, ప్రతీ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ హడ్‌హక్ కమిటీ సభ్యులు మహ్మద్ షరీఫ్, నియోజకవర్గ నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గంట అంజయ్య,పాపిడి నరసింహ,బొమ్మగాని కృష్ణయ్య,సీనియర్ నాయకులు బోడ భిక్షమయ్య,సాయం రాములు,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ నిర్వాహకులతో సమావేశం



*చండూరు రూరల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

ఎరువులు విత్తనాలను డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారి వి.చంద్రిక అన్నారు.బుధవారం చండూరు మండలంలోని బంగారుగడ్డ రైతు వేదికలో ఆమె ఆధ్వర్యంలో మండలంలోని ఎరువులు,పురుగులమందుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు.వచ్చే వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులను సకాలంలో అందించాలని అన్నారు.డీలర్లు చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని ,కల్తీ ఎరువులు,విత్తనాలు విక్రయించవద్దని సూచించారు. ముఖ్యంగా డీలర్లు లైసెన్స్ కలిగి ఉండాలని,అన్ని వివరాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలన్నారు.రిజిస్టర్‌లు,బిల్ బుక్స్,తదితర పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. అన్నిరకాల విత్తనాలుప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పిధరలకే విత్తనాలు,ఎరువులు, పురుగుల మందులు విక్రయించాలని,లేనిచో చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.రైతు సోదరులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని,పంట కాలం అయిపోయేవరకు భద్రపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునగోడు ఓవో టెక్నికల్,పి.మల్లేష్,ఏఈవో బాలరాజు,నాగార్జున, డీలర్లు పాల్గొన్నారు.

## చామలపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రిల్స్ ఏర్పాటు



*చండూరు రూరల్,16ఏప్రిల్,ప్రభాతవార్త:*

చండూరు మండలంలోగల చామలపల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో సీనియర్ పాత్రికేయులు వనమాల ప్రభాకర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు డా.వనమాల నాగేంద్రబాబు గ్రిల్స్ ఏర్పాటు చేయించారు.స్కూల్ సెలవుదినం రోజుల్లో పాఠశాలలోకి కుక్కలు,మేకలు,ఇతర జంతువులు ప్రవేశించి అపరిశుభ్రం చేస్తున్నాయని జిహెచ్ఎం ఎన్.పద్మావతి తెలియజేడంతో ఆయన వెంటనే గ్రిల్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రభాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.గ్రిల్స్ ఏర్పాటు చేసిన ప్రభాకర్ సతీమణి వనమాల నిర్మల,వారి కుమారుడు నాగేంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చామలపల్లి మాజీ ఎంపిటిసి నేర్లకంటి రవికుమార్,పాఠశాల ఉపాద్యాయులు ఎం.ఆంజనేయులు,కారింగు ఆంజనేయులు, సురేష్; రాములు, సౌజాత,స్వర్ణలత, శ్రవణ్‌కుమార్,గ్రామస్తులు కాటం సాయిలు, రాసాల ఆంజనేయులు,రాసాల మోహన్, నేర్లకంటి వెంకన్న,భిక్షమయ్య, నేర్లకంటి ముత్తయ్య,రవి,కాటం సైదులు, పాల్గొన్నారు.

## మల్లేశ్వరి ఆత్మహత్యకు కారమైన వ్యక్తికి ఉరి శిక్ష విధించాలి

*చింతపల్లి,16ఏప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి లోని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం ముందు మల్లేశ్వరికి నివాళులర్పించారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు కృష్ణమాదిగ హాజరై మాట్లాడుతూ నిడమనూరు మండలం బొక్కముంతలపహాడ్ గ్రామానికి చెందిన ధళిత బిడ్డ మల్లేశ్వరి అదే గ్రామానికి చెందిన జానారెడ్డి కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని,జనారెడ్డి మల్లేశ్వరిని పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసి,మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడని,విషయం తెలిసిన మల్లేశ్వరి మనస్థాపంతో ఈ నెల 13న హైద్రాబాద్‌లోనే హాస్టల్‌లో అధిక మోతాదులో మత్తు ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్య చేసుకుందన్నారు.తన చావుకు కారణమైన 9మంది పేర్లు మెసేజ్‌లో పెట్టినట్లు తెలిసిందన్నారు.మల్లీశ్వరి మృతి కారకులైనవారికి ఉరి శిక్ష విధించాలని, కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,ఇంటి స్థలం,రూ.50లక్షలు కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నల్ల శ్రీకాంతన ు నల్ల కాశయ్య,నల్ల ప్రసాద్,వింజమూరు సూర్య, రమేష్,రాజు,వింజమూరు కళ్యాణ్,శివ,రాజేష్, లు పాల్గొన్నారు.

## ప్రమాణస్వీకారానికి ఆహ్వానం అందించిన ఆర్యవైశ్యులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 16** ఈ నెల 20వ తేదీన నార్కట్‌పల్లి ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన నార్కట్ పల్లి మండల , పట్టణ, యువజన ఆర్యవైశ్య మహాసభ మహిళా కమిటీల కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవానికి విశిష్ట అతిధులుగా రావాలని ఆహ్వానిస్తూ మండల,పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు ఆహ్వానపత్రికను అందజేశారు.కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్‌రావు, బిల్లకంటి శ్రీకాంత్, పసునూరి శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి ఒలంపియాడ్ టెస్టులో వివిఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 16:*



ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో ఏర్పడి నిర్వహించబడుతున్న సంస్థ స్పేస్ వారు నిర్వహించిన ఐఐటి ఒలంపియా టెస్టులో హాలియా మున్సిపాలిటీలో వి ఎస్ ఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర సాయి ర్యాంకుల్ని సాధించారు. 6వ తరగతికి చెందిన బి.నందిత, ఏ కుషిత, బి.గౌతమి, 7వ తరగతికి చెందిన బి.లోహిత్ రెడ్డి, ఈ.ప్రణీత్ రెడ్డి, పి.వస్నంతి ,8వ తరగతికి చెందిన ఆర్.నవ్యశ్రీ , కే.సింధు,లీ మోనిక, సిహెచ్ వెంకటేష్, 9వ తరగతికి చెందిన ఎ.భవ్యశ్రీ, పి వరుణ్ సందేశ్, ఆర్.శిరీష విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి మెడల్ ని, మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శివర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# వర్రె వెంకటేశ్వర్లును కలిసిన గౌని రాజా రమేష్ యాదవ్

*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 16:*



స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు వర్రె వెంకటేశ్వర్లును నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయనకు పుష్పగుచు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# రైతుల విజ్ఞప్తి కొరకు ఐకెపి కేంద్రంలో చలివేంద్ర కేంద్రం ఏర్పాటు

సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

**పెద్ద అడిశర్లపల్లి, 16 ఏప్రిల్, ప్రభాతవార్త :** పీఏపల్లి మండల కేంద్రంలోని



పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో చలివేంద్ర కేంద్రాన్ని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించారు, అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడటం జరిగింది, ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలు కేంద్రానికి రావడానికి రోడ్డు మార్గం గుంతల మయం అయ్యిందని తెలపడం జరిగింది, వెంటనే డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి స్పందించి జెసిపి వ్యక్తి తో మాట్లాడి రెండు రోజుల్లో గుంతలు కుడుపిస్తానని తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఘనపురం శంకర్, బోల్లి గొర్ల కొండలు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, డల్ల బాబు, దుగ్యాల నారాయణ, గణపురం కొండల్ తదితరులు పాల్గొన్నారు

# గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 16*



ఈ నెల 15 నుండి మే 14 వరకు మండలంలో వివిధ గ్రామాలలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమము చేపట్టడం జరుగుతన్నదని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మండలాన్ని మూడు టీములుగా విభజించి అన్ని గ్రామాలలో ఆవులకు గేదెలకు గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి మండలంలోని సన్న చిన్న కారు రైతులందరూ ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రవి నాయక్ మరియు అమ్మనబోలు డాక్టర్ భార్గవ్ సంతోష తెలిపారు.బుధవారం నార్కట్పల్లిలో గాలి కుంటూ టీకాను పశువులకు వుశారు.కార్యక్రమంలో తొండ్లాయి వీఎల్వో యాదయ్య, వి.ఏ దుర్గాభవాని ,గోపాల మిత్రులు వెంకన్న.రమేష్ భాస్కరు,అంజి, ఓ ఎస్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

*నార్కెట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 16*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు జాల సైదులు తన సతీమణి మహిళా నాయకురాలు జాల మంజుల పుట్టినరోజు సందర్భంగా బుధవారం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యం నిరుపేదలకు బాటసారులకు నిర్వహించే అన్నదానన కార్యక్రమానికి దాతృత్వం వహించి 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాట సారులకు, అన్నదానం చేశారు.మన జీవితంలో ఎంతో ముఖ్యమైన పర్వది నాలను 'మనం' అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుటున్నాని తన భార్య పుట్టినరోజు సందర్భంగా ఇంతమందికి అన్నదానం చేయడానికి వారధిలా ఉన్న మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దైద నాగరాజును అభినందిస్తూ తన ప్రయత్నానికి దాతలు మరింతగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు,



మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్,గాయం శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్తి,మాజీ వ్యవసాయ చైర్మన్ సట్టు సత్తయ్య,సమ్మద్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కాచంకు ఆహ్వాన పత్రికను అందించిన ఆర్యవైశ్య నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 16*



నార్కట్‌పల్లి మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య మహాసభ మహిళా కమిటీల ప్రమాణ స్వీకారం ఈ నెల 20న పట్టణ కేంద్రంలో గల ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిధిగా హాజరవ్వాలని కోరుతూ బుధవారం ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు బిల్లకంటి శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పసునూరి శ్రీనివాస్‌లు వి3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 16*


సమతుల పౌష్టికాహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం, అదే విధంగా గర్భిణీలకు సుఖ ప్రసవం, మంచి ఆరోగ్యంతో శిశువు జననం సాధ్యమని అన్నారు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి.బుధవారం మండలంలోని నార్కట్‌పల్లి సెక్టార్ లోని అమ్మనబోలు గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న అంగన్‌వాడి సెంటర్లో నిర్వహించిన పోషణ పక్షంలో పాల్గొని బాలింతలకు, కిశోర బాలికలకు మంచి ఆహారం, ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీల, పిల్లల బరువులను తూచారు.గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలకు రక్తహీనత,




వ్యఇక్తగత పరిశుభ్రత,పోషకాహారన గురించి వివరించి అవగాహన కల్పించడంతోపాటు పోషణ పక్షంలో భాగంగా కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు రేణుక, విజయలక్ష్మి, హైమా, విజయలక్ష్మి, జయమ్మ, సునంద, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారం గ్రామంలో దళితులపై కొనసాగుతున్న వివక్షతను ప్రతిఘటిద్దాం

*పెద్దవూర ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని సంగారం గ్రామంలో కుల వివక్ష రూపాలపై సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి శీను జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ నేటికీ ఆంజనేయ స్వామి దేవాలయంలోకి దళితులను రానివ్వరని కనీసం అరుగుల పైన కూర్చోనివ్వరని తెలియజేశారు. దసరా పండుగకు జమ్మి వద్దకు వెళ్లే పరిస్థితి లేదని అన్నారు. పెళ్లిళ్లకు ఇతర కార్యాలకు దళితులకు ఇతర బీసీ కులాలకు సంబంధాలే అక్కడ గ్రామంలో లేవని తెలిపారు. రెండు గ్లాసుల విధానానికి బదులుగా దళితులు దళిత కూలీలు పనికి వెళితే సెపరేట్ బిందె సపరేట్ చెంబు దళితులకు ఇతర కులాలకు సపరేట్ బిందే సపరేటు చెంబు ఉండడం అన్యాయం అన్నారు. ఈ దళితుల వివక్ష రూపాల పై త్వరలో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకునే వివక్షత రూపాలపై ప్రజలను చైతన్యం పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున దోరేపల్లి మల్లయ్య, మాతంగి బిక్షమయ్య, తరి రామకృష్ణ, నర్లపల్లి రమేష్, మాతంగి అశోక్, మాతంగి కరుణాకర్, మాతంగి దయాకర్, మాతంగి శ్రీరాములు, మాతంగి గణేష్, బొంగరాల జానయ్య, కొరిమి పద్మ, తరి జయమ్మ, ఉంగరాల లక్ష్మమ్మ, మాతంగి విమ లమ్మ, కోటమ్మ, మాతంగి రాజు, మాతంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి



**పెద్ద అడిశర్లపల్లి, 16 ఏప్రిల్, ప్రభాతవార్త :** దుగ్యాల గ్రామ పంచాయతీలోని పిల్లి గుండ తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రాజు కుమారుడు పుట్టినరోజు వేడుకల్లో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి పాల్గొని ఆశీర్వదించారు, ఈ